ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD. ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

సంపుటి: 16 సంచిక 217 * సికింద్రాబాద్ 11-5-1976 మంగళవారం * 6 పేజీలు 25 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 38, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3, ఆం.ప్ర.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్ 249 సెం.మీ. వరకు సెం.మీ.	18	4-40
కంట్రాక్టు 250 సెం.మీ.	12 నెలలకు	3-30
కంపెనీ పెండ్లు, కోర్టు నోటీసులు		5-50
కంపెనీ అర్థశోభనాన్యాసాలు సెం.మీ.		4-40
ప్యానల్స్ క్యాజువల్		33-00
కంట్రాక్టు 120 ప్యానల్స్	12 నెలలు	27-50

(పన్ పార్టీ 20% అదనం)
వివరాలకు :— అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

113697

సాగర సరిహద్దులపై భారత శ్రీలంక ఒప్పందం ధ్రువీకరణ

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

శ్రీలంకతో సాగర సరిహద్దులపై కుదుర్చుకున్న ఒప్పందం నేటినుండి అమలులోకివచ్చింది. మార్చి 28వ తేదీన పంతకాలు జరిగిన ఈ ఒప్పందం ధ్రువీకరణ పత్రాలను ఉభయదేశాల ప్రభుత్వాలు నేడు ఇచ్చిపుచ్చుకున్నాయి

భారతదేశం తరపున విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. యస్. మెహతా శ్రీలంక తరపున ఇక్కడగల శ్రీలంక రాయబార కార్యాలయ హైకమిషనర్ శ్రీ టిప్పా జయకోడి ఈ ధృవీకరణపత్రాలను స్వీకరించారు.

సమస్యలను సృష్టించకుండా, పరస్పర సహకారంతో పరిష్కరించుకునే మైత్రి బంధం భారత శ్రీలంకలమధ్య కలదని ఈ ధృవీకరణపత్రాల మార్పిడి ఇందుకు మరో నిదర్శనమని శ్రీ మెహతాఅన్నారు

శ్రీలంక హైకమిషనర్ టిప్పాజయకోడి మాట్లాడుతూ సాగర సరిహద్దులపై జరిగిన ఈ ఒప్పందంవల్ల శ్రీలంక ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరచారని ఉభయదేశాలమధ్య స్నేహ సద్భావనలను మరింతగా పెంపొందించే నూతన శకానికిది నాందియని అన్నారు.

ఈ ఒప్పందప్రకారం భారత శ్రీలంకలమధ్య సాగరసరిహద్దులు మన్నార్ జలసంధిలోను, బంగాళాఖాతంలోను గుర్తింపబడినవి. ఈ ఒప్పందంపై మార్చి 23 తేదీన భారతదేశం తరపున నాటి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ శ్రీలంక విదేశాంగశాఖ కార్యదర్శి దల్యూ. టి. జయసింహే సంతకాలుచేశారు.

సముద్రంలో రెండువందలేసి మైళ్ళ ఆర్థికమండలాన్ని ఏర్పాటుచేయాలన్న ఉభయప్రభుత్వాల నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఒప్పందం కుదిరింది.

ఇస్లామాబాద్‌లో రేపు భారత-పాక్ ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

భారత్-పాకిస్తాన్‌ల మధ్య విమాన మార్గాలు, రోడ్డురేడియోమార్గాలు తిరిగి నెలకొల్పుకోవడానికి, ఉభయదేశాల మధ్య దౌత్యసంబంధాల పునరుద్ధరణకు, భారత గగనతలంపై పాక్ విమానాల ప్రయాణాన్ని అనుమతించడానికి వీలుగా పాక్ నాయకులతో చర్చలు జరపడానికి మన విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కె. ఎస్. మెహతా నాయకత్వంలో భారత ప్రతినిధి వర్గం రేపు మధ్యాహ్నం ఇస్లామాబాద్ వెళుతుంది.

ఈప్రతినిధి వర్గంలో కేంద్ర హోంశాఖ, పౌరవిమానయాన శాఖ, సివిల్ రవాణా శాఖ రైల్వేలు, ఆర్థికశాఖల ప్రతినిధులు ఉంటారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ విషయంలో గతనెల 11న పంపిన ప్రతిపాదనకు పాక్ ప్రధాని భుట్టో సమ్మతి తెలియజేసిన దృష్ట్యా ఈనెల 12న ఇస్లామాబాద్‌లో ఉభయ పక్షాల మధ్య చర్చలు జరుగుతాయి.

భారత పాక్ ప్రాతినిధ్య వర్గ చర్చలు శ్రీనగర్, కాగలవన్న ఆకాశం పాక్ పత్రికలలో కొనసాగుతున్నదనిఈ సందర్భంగా పాక్ రేడియో ప్రకటించింది.

ఏడాదిసర్వీసుకుగ్రాట్యుటీగా 15 రోజుల వేతనం

చట్టం సవరణకు కేంద్రప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

ఏడాది పని చేసిన వారికి 15 రోజుల వేతనం గ్రాట్యుటీగా చెల్లించేటట్లు చట్టాన్ని సవరించ సంకల్పించామని, కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఏడాది సర్వీసులో 13రోజుల వేతనమే గ్రాట్యుటీగా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చిన దృష్ట్యా ఈ యోచన కలిగిందని. తమ శాఖ పని చేస్తున్న తీరుపై వాలుగు గంటల పాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన అన్నారు.

అత్యవసరపరిస్థితి ప్రకటించినతర్వాత ఆదికోల్పోతిసాదనకు కార్మికులు చేస్తున్న కృషిని శ్రీరఘునాథరెడ్డి ప్రశంసించారు. అయితే కొందరు యజమానులు ఇందుకు తగిన ఉత్సాహం చూపలంలేదని ఆయన విచారం ప్రకటించారు.

ఫ్యాక్టరీలలో పనిదినాలు నష్టంకావడం ఇటీవలి నెలల్లో బాగా తగ్గిందని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఇది ఇంకు మించు కూన్యంగానికి చేరిందనిఆయన అన్నారు

పారిశ్రామిక రంగంలో మాంద్యం ఏర్పడిందనే యజమానులు. ఆదికలాభాల కోసం ఆధునికమన ఒకటిగడిగా ఉపయోగించ చూస్తున్నారని ఆయన విమర్శించారు.

ఒకసంస్థలో ఒకేకార్మిక సంఘం ఉండాలన్న దాన్ని గురించి కార్మిక నాయకులు తగిన ప్రతిపాదనలతో ముందుకొస్తే ప్రభుత్వం అందుకు వెనకాడబోదని కార్మిక మంత్రి అన్నారు.

ప్రావిడెంట్ ఫండ్ లోట్లు, బకాయిల తగ్గింపునకు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకొంటున్నదని. ముఖ్యంగా ప్రైవేటు రంగంలోని కంపెనీలలో ఈ అవకతవకలు జరుగుతున్నాయని ఆయన అన్నారు అయితే రాజ్యాంగంలోని 226వ నిబంధన క్రింద యజమానులు కోర్టులనుండి రిట్‌లు తెచ్చుకొన్న, వంద్యాల్లో ఏమీ చేయలేక పోతున్నామని ఆయన వివరించారు.

పరిశ్రమల నిర్వహణలో ఉత్పత్తి స్థాయిలలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడం, ప్రభుత్వరంగ పరిశ్రమల్లో లాభాలపంపకం పూర్తయిందని. కొన్ని ప్రైవేటు పరిశ్రమలలోకూడా ఇది జరిగిందని శ్రీ రమునాథరెడ్డి చెప్పారు.

ఒకే కార్మిక సంఘం

దేశమంతటా ఒకే కార్మిక సంఘం ఉండాలని, ఈవిధానం అమలుకు ప్రస్తుత అత్యవసర పరిస్థితిని ప్రభుత్వం ఉపయోగించుకోవాలని కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న కార్మికసంస్థ ఐ.ఎన్.టి.యు.సి. నాయకుడు శ్రీ జగన్నాథ్ శరద్వాజ్. అంతకుముందు చర్చలో పాల్గొంటూ మాట్లాడారు.

రైల్వేలలో ఒకేకార్మిక సంఘం ఉండాలని లోగడ ఆ మంత్రిత్వశాఖ వాదించింది. కాని ఆ లక్ష్యాన్ని సాధించటానికి ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం రైల్వేలలో గుర్తింపుపొందిన సంఘాలు రెండు మూడున్నాయని ఆయన విచారం వెలిబుచ్చారు.

దేశంలో కార్మికోద్యమం వక్రమంగా, ఆరోగ్యప్రదంగా ఉండాలంటే ఒకే ఒక కార్మిక సంఘం ఉండాలని శ్రీ జగన్నాథ్ వాదించారు. ఈ విధానాన్ని అమలు పరచటానికి కార్మికశాఖ అత్యవసర పరిస్థితి ద్వారా లభించిన అధికారాలను ఉపయోగించాలని ఆయన సూచించారు.

ఒకటి కంటె ఎక్కువ సంఘాలను గుర్తించిన పారిశ్రామికులకు, ఒకే సంఘాన్ని గుర్తించవలసిందిగా వలహా ఇవ్వాలని కూడా ఆయన కోరారు.

బంగాదేశ్‌లో భారత బృందం పాహార్ద పర్యటన

కలకత్తా. మే 10 (సమాచార్)

ఉభయదేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలను పర్యించేందుకు భారతీయ బృందం త్వరలో బంగ్లాదేశ్‌లో పాహార్ద పర్యటన జరుపుతుందని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

పరక్కా జలాల విషయమై ఐదు రోజులపాటు జరిగిన ఉన్నతస్థాయి సాంకేతిక చర్చల అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ, భారత బృందం ఆదేశంలో పర్యటించే తేదీని ఇరుదేశాల ప్రభుత్వాలు నిర్ణయిస్తాయని ఆ ప్రతినిధి చెప్పారు.

పరక్కా జలాలపై ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ విషయాన్ని చర్చించలేదని, అయితే సమావేశాలు ఇంకొకసారుగుతాయని అన్నారు.

విదేశాలలోని తెలుగు వారికి వాచకాల తయారీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్. మే 10

విదేశాలలోని తెలుగువారు మాతృభాషను నేర్చుకొనడానికి వీలుగా తెలుగు వాచకాలను రూపొందించాలని యోచిస్తున్నట్లు అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టరు డాక్టరు శ్రీ పి. ఎస్. ఆర్. అప్పారావు నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

విదేశాలలోని తెలుగువారు మాతృభాషను అభివృద్ధిపరచుకొనడానికి వీలుగా తెలుగు ఉపాధ్యాయులు, తెలుగు పత్రికలు, రేడియో కార్యక్రమాలు కావాలని కోరుతున్నారనికూడా ఆయన చెప్పారు.

తెలుగువారిమధ్య సాంస్కృతిక సమైక్యతకు దోహదంచేసే అంశాలపై అక్టోబరులో ఒక గోష్ఠి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

హిందీ వ్యతిరేక ఆందోళనకారులకు పెన్షన్‌ల రద్దు

తమిళనాడు ప్రభుత్వం చర్య

మద్రాసు. మే 10 (సమాచార్)

తమిళనాడులో హిందీవ్యతిరేక ఆందోళనలో పాల్గొన్నవారికి పెన్షన్‌లు చెల్లించరాదని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు అన్ని కలెక్టరీలకు తంతి ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు. హిందీవ్యతిరేక ఆందోళనలో పాల్గొన్నవారికి పెన్షన్‌లు చెల్లించరాదన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన మీదట రాష్ట్రప్రభుత్వం ఈ చర్యకై పనిచేసింది.

కోర్బా ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు వనరుల కొరత

రామగుండం, తల్చేరు కర్మాగారాల పని సాగుతున్నట్టు పేఠీ ప్రకటన

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

కోర్బావద్ద నిర్మించతలపెట్టిన ఎరువుల కర్మాగారాన్ని ఆర్థిక వనరుల కొరతవల్ల నిలిపివేయవలసి వచ్చిందని రసాయనాలు-ఎరువుల శాఖ మంత్రి శ్రీ పి. వి. పేఠీ నేడు రాజ్యసభలో అన్నారు.

బొగ్గు ఆధారంగా దేశంలో నిర్మించే ఎరువుల ఫ్యాక్టరీలలో కోర్బా కర్మాగారం మూడవది.

తక్కిన రెండు కర్మాగారాల నిర్మాణం రామగుండం, తల్చేరులవద్ద కొనసాగుతున్నదని శ్రీ ఎస్. రజ్జయ్య దబే ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ పేఠీ చెప్పారు.

బొగ్గు కొరగా లభించే ఇంధనమయి నప్పటికీ ఇలాంటి ఫ్యాక్టరీల స్థాపనకు దాదాపు 250 కోట్ల రూపాయలు అవసరమని ఆయన అన్నారు.

వచ్చేసం బెంగాల్‌లో ఇప్పుడే ఇట్లా బొగ్గుతో పనిచేసే ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పడం సాధ్యంకాదని శ్రీ కళ్యాణరామ అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా ఆయన అన్నారు.

మహారాష్ట్రలోని జమ్‌లాతీవద్దపై పేలరంగంలో బొగ్గుతో పనిచేసే ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు అనుమతి పత్రం జారీ చేసామని. కాని ఆ వ్యక్తులు తర్వాత తమ ఉద్దేశ్యాన్ని విరమించుకొన్నారని శ్రీ పేఠీ ఈ సందర్భంగా తెలియజేశారు.

బ్రిటిష్ లిబరల్ పార్టీ నాయకుని రాజీనామా

లండన్. మే 10 (రాయిటర్)

మోడర్గా పనిచేసే ఒక వ్యక్తితో తనకు హోమోసెక్సువల్ సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలు రావడంతో బ్రిటిష్ లిబరల్ పార్టీ నాయకత్వానికి జెరెమీ థోర్పు నేడు రాజీనామా చేసారు.

అయితే ఈ ఆరోపణలు పూర్తిగా అబద్ధమని, థార్పు స్కాట్. మరి కొందరు తనపై ఇటీవల కొన్నాళ్ళుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఖండించారు.

లేబర్, కన్సర్వేటివ్ పార్టీల తర్వాత పెద్దదయిన లిబరల్ పార్టీకి ఆయన 1967 నుండి నాయకుడిగా ఉన్నారు.

పేదలకు కేటాయించే భూములు కొనేవారికి శిక్ష విధించడానికి వీలుగా త్వరలో చట్టం

హైదరాబాద్. మే 10 (సమాచార్)

పేదవారికి కేటాయించిన భూములను ఇతరులు కొనుగోలు చేయటాన్ని నిషేధించే విధంగా పరిశీలనలో ఉన్నట్టు ప్రతిపాదిత ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో ఉంది.

భూములు లభించిన పేదలు వాటిని సాగుచేయటానికి పెట్టుబడిలేక వీటిని పరిస్థితుల్లో అమ్ముకొంటున్నట్లు అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

ప్రభుత్వ పరిశీలనలోగల ప్రతిపాదన ప్రభుత్వ బంజరు భూములకు, భూకమతాల పరిమితి చట్టం క్రింద లభించిన మిగులు భూమి కేటాయింపులకు కూడా వర్తిస్తుంది.

రేపిక్కడి ప్రారంభమవుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ ప్రతిపాదనను మరింత క్షుణ్ణంగా పరిశీలించగలరని భావిస్తున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశానికి గవర్నరు శ్రీ నరసింహన్ ప్రారంభోత్సవం జరుపుతారు

ప్రధాని ఆర్థిక పథకం అమలుకు తీసుకోవలసిన చర్యలు. పేదలకు కేటాయించిన భూములను వారు సాగుచేసుకోవటానికి వీలుగా చేయవలసిన సహాయం, ఇళ్ల స్థలాలు లభించిన వారు నిర్మిత కాలంలోగా ఇళ్ళు నిర్మించుకొనేట్లు చూడటం, బలహీన వర్గాల సమున్నతి, అక్రమ నియంత్రణకు రూపొందించిన పథకాలను పటిష్టంగా అమలుపరచటానికి వీలుగా జిల్లా స్థాయిలో యంత్రాంగాన్ని శక్తివంతం చేయడం మొదలైన వివరాలను కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

కాకినాడ స్టేషనో రైల్వే వ్యాగన్‌కు అగ్ని ప్రమాదం

కాకినాడ. మే 10 (సమాచార్)

రామగుండంనుండి నిన్న ఉదయమే ఇక్కడకు చేరుకున్న ఒక రైల్వే వ్యాగన్‌లో అగ్నిప్రమాదం సంభవించినది. ఈ వ్యాగన్‌లో 56 ఉప్పులాలొగ్గు ఉన్నది.

అగ్ని మాపకదళంవారు వెంటనే టౌన్ రైల్వేస్టేషన్‌కు చేరుకొని మంటలను ఆరుపుల్లో తెచ్చారు.

నత్రమగోదావరిజిల్లా కాట్టారి రైల్వే స్టేషన్‌లో పాసింజర్ ట్రెయిన్‌కు తగిలింపబడ్డ పార్సిల్ వ్యాగన్‌లో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించినట్లు హైదరాబాదుకు అందుబాటులో వర్తమానంవల్ల తెలిసింది.

ఈ వ్యాగన్‌లో కోడిగ్రుడ్లు, బాస్కెట్లు, అరటిపళ్ళు ముగ్గురువి ఉన్నాయి. ఈ ప్రమాదంవల్ల మొత్తం ఒకలక్ష ఇరవై వేల రూపాయల ఆస్తినష్టమైనట్లుఅంచనా.

కదులుతున్న రైళ్లలోనుండి వచ్చిన నిప్పురవ్వలు ఈ ప్రమాదానికి కారణమని తెలిసింది.

ఆర్థిక నేరాల విచారణకు ప్రత్యేక కోర్టులు

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

ఆర్థికపరమైన నేరాల విచారణకు సత్వర ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటుకు వీలుగా ప్రభుత్వం త్వరలోనే ఒక శాసనం చేయనున్నది.

స్మగ్లింగ్. పన్నుల ఎగవేత. గుప్త ధనం లావాదేవీలు మొదలైన నేరాల విచారణకు అట్టి కోర్టులు నెలకొల్పి, విచారణ పద్ధతులనుకూడా ప్రత్యేకంగా రూపొందించాలని న్యాయవ్యవహారాల సంఘం తన 47వ నివేదికలో సిఫారసుచేసిన ప్రకారం ఈచర్య తీసుకొంటున్నారు.

ఈ సిఫారసులను ఆమోదించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ 1975-76 వార్షిక నివేదికలో తెలియజేసింది. ఇవి ప్రస్తుతము హోంశాఖ పరిశీలనలో ఉన్నాయి.

ప్రభుత్వ చర్యలవల్ల స్మగ్లింగ్ నిరోధం అదుపులోకి వచ్చినట్లుకూడా ఆనివేదికలో ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొన్నది. గత డిసెంబర్ ఆఖరువాటికి మొత్తం 1978 మంది నిర్బంధానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అందులో 1870 మందిని పట్టుకొన్నారు.

వాతావరణం

హైదరాబాద్. మే 10

నగరంలో నేడు రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 39 డిగ్రీలుసెంటిగ్రేడ్. కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీలు సెంటిగ్రేడ్. గాలిలోతేమ 34 శాతం. రేపు సాయంత్రం ఉరుములు. మెరుపులతో ఒకటి రెండు జల్లులు పడేసే అవకాశం ఉంది.

వృద్ధుణి కాపాడిన విద్యార్థికి అవార్డు

గుంటూరు. మే 10 (సమాచార్)

ఇటీవల మంగళగిరిలో సంభవించిన అగ్ని ప్రమాదంనుండి ఒక వృద్ధుడిని కాపాడినందుకుగాను ఏడుమూరు రామారావు అనే విద్యార్థికి అవార్డును ఇవ్వవలసినదిగా గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఆర్. కుప్పురావు సిఫారసు చేశారు.

ఈప్రమాదంలో గడ్డివాములన్నీ దగ్ధమై పోయిన మూలంగా ప్రకాశం జిల్లానుండి 100 లారీల ఎక్కగ్రాన్ని సరఫరాచేసే ఏర్పాట్లుచేస్తున్నట్లుకలెక్టర్ తెలియజేశారు.

ఇటలీ భూకంపం మృతుల సంఖ్య 815కి పెరుగుదల

రోమ్ మే 10 (ఎ.పి.ఎన్)

గతవారం ఉత్తర ఇటలీలో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య 815కి పెరిగినట్లు నేడు అధికారులు తెలియజేశారు

ఇదివరకు ఉండగా భూకంపం సంభవించిన ప్రాంతంలో మరి 5 వందల మంది జాడతెలియని దాలేదని పత్రికలలో వార్తలు వెలువడ్డాయి

నీటి అడుగున పాదయాత్ర

సిడ్నీ. మే 10 (రాయిటర్)

ఆస్ట్రేలియా వాకా జలంలో డైవింగ్ చేస్తున్న ఐదుగురు వాహనికులు కలిసి నిన్న సిడ్నీ రేవులో నీటి అడుగున మొత్తం 63 కిలోమీటర్ల దూరం రికార్డు పద్ధతిలో (ఒకరు ఆగిన చోట్లగరమంది ప్రారంభించి మరొకరు పనిచేయడం) నడిచి ప్రపంచ రికార్డు స్థాపించారట.

అట్లా నడవటానికి వారికి 20 గంటలు పట్టింది. ప్రపంచంలో జరిగే పోటీలను. విశేషాలను రికార్డుచేసే గిన్నెస్ బుక్ ఆఫ్ వర్ల్డ్ రికార్డ్స్‌లో తమ పేర్లు కూడా ఎక్కించాలని వారిద్దరు దరఖాస్తు పెట్టుకొన్నారు.

బూరుగుపాడులో ఒకని హత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్. మే 10

ఆదిలాబాదు జిల్లా బూరుగుపాడు గ్రామ పర్యంచ. పోలీసు పటేల్‌తోపాటు 18 మంది వ్యక్తులు కలిగిన ఒక వ్యక్తిపట్ల అమానవీయంగా దండించినట్లు నేడిక్కడికి వర్తమానం చేరింది. మృతదేహాన్ని ఊరిబావిలోపల్లో పారవేశారు.

హత్య కావింపబడినవ్యక్తి ఒక స్త్రీతో అక్రమ సంబంధం కలిగిఉండే వాడని. రౌడీగా ప్రవర్తించేవాడని. ఇవే ఈ హత్యకు కారణమని తెలిసింది.

భారత-ఇరాన్ మైత్రి మరింత పెరిగే అవకాశం

స్వాగత సభలో హోవైదా వెల్లడి

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

ఇరాన్ ప్రధాని అమీర్ అబ్బాస్ హోవైదా ఐదు రోజుల పర్యటన కార్యక్రమంలో నేడిక్కడికి వచ్చిన సందర్భంగా విమానాశ్రయంవద్ద ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి. విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రభృతులు మన స్వాగతం అందజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానంపై ఇరాన్ ప్రధాని హోవైదా నేడిక్కడికి వచ్చారు.

విమానాశ్రయంవద్ద ప్రధాని ప్రభృతులు అందజేసిన స్వాగతానికి హోవైదా బదులిస్తూ ఉభయదేశాలమధ్య ఇదివరలో ఎన్నడూలేనంత సన్నిహిత సంబంధాలు ఇప్పుడు ఏర్పడ్డాయనీ ఈ స్నేహ సంబంధాలు ఇంకాబలపడతాయని విశ్వసిస్తున్నానని అన్నారు.

ఉభయదేశాల పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలను చర్చించడానికే కాబోయేడికి వచ్చినట్లు ఆయన చెప్పారు.

"ఉభయ దేశాల సంస్కృతులు దాదాపు ఒక్కటే. అందువల్ల నేను ఇక్కడికి వచ్చిన నాదేశంలో ఉన్నట్లే అని పిస్తున్నది" అన్నారాయన.

హోవైదాతోపాటు వచ్చిన పది ముగ్గురువిద్యుల ఉన్నతాధికారి బృందంలో ఇరాన్ వాణిజ్యమంత్రి మనుచెహర్ తాన్లిమ, విదేశాంగ శాఖ ఆర్థిక వ్యవహారాల డైరెక్టర్ జనరల్ హూషాంగ్ ఐజ్జాంగెలిజా ప్రభృతులు ఉన్నారు

స్వాగత సభ అనంతరం హోవైదా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో కలసి రాష్ట్రపతి భవన్‌కు బయలుదేరివెళ్ళారు. రాష్ట్రపతి భవన్‌లోనే ఆయన బసచేస్తారు.

బస్సు జీప్‌ను ఢీకొనగా ఒకరి మృతి

విశాఖపట్టణం. మే 10 (సమాచార్)

నేటిసాయంత్రం ఇక్కడ ఒక జీప్ ఎదురుగావస్తున్న సిటీబస్సులో ఢీ కొనగా జీప్‌లోవున్న గిరిజనాభివృద్ధి కార్పొరేషన్ గుమాస్తా తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తీసుకొనివెళ్ళేలోగా మరణించాడు. జీప్‌లోని మరి నలుగురుకూడా గాయపడ్డారు. వారిని కింగ్‌జార్జి ఆస్పత్రిలో చేర్చారు.

విశాఖపట్టణం శివార్లలోని పారెంవద్ద ఒక సిటీబస్సు మరో సిటీబస్సుకు దాటిపోవాలని ప్రయత్నించేసరికి ఎదురుగా వస్తున్న జీప్‌ను ఢీకొనడంతో ప్రమాదం సంభవించినట్లు పోలీసులు చెప్పారు.

సిటీబస్సు డ్రైవరును అరెస్టుచేశారు.

పరిశ్రమలలో బహుళదేశ గుత్త సంస్థల వాటాలు బాగా పెరుగుదల

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

బహుళదేశగుత్తసంస్థలకు మనదేశంలోని వాటా అనుబంధ సంస్థలలో గల వాటాలు 1973-74లోను. తిరిగి 1974-75లోను అంతకుముందుకన్నా పెరిగాయని కంపెనీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ వేదప్రకాశ్ నాథుడా నేడు రాజ్యసభలో తెలియ చేశారు.

అనేకదేశాలలో స్థానికులతోకలిసిన ట్రేడ్‌మార్క్‌లోనే పరిశ్రమలు స్థాపించి వ్యాపారం చేసేవి బహుళ దేశ గుత్త సంస్థలుకాగా, వారితోఉమ్మడి పెట్టుబడులు పెట్టే స్థానిక సంస్థలను అనుబంధ సంస్థలంటున్నారు.

ఈవిధంగా బహుళదేశగుత్త సంస్థలకు 1974 మార్చి ఆఖరువాటికి మనదేశ పారిశ్రామిక రంగంలో 137 అనుబంధ సంస్థలు కలవని శ్రీ నాథుడా చెప్పారు. అందులో 1974-75వ సంవత్సరపు లాభనష్టాల లెక్కలు 63 సంస్థలకు సంబంధించినవి మాత్రమే ప్రభుత్వానికి అందాయని. వాటిలో గుత్త సంస్థల పెట్టుబడులు 1972-73లో 129 కోట్లు ఉండగా 1973-74 నాటికి 135 కోట్ల 10 లక్షలకు, మరుసటి సంవత్సరానికల్లా 144 కోట్ల 60లక్షలకు పెరిగాయని మంత్రి తెలియజేశారు. ఈ సంస్థలో 11 మందుల కంపెనీలు, ఒకటి ఎరువుల కంపెనీ ఉన్నాయి.

ఈ కాలంలో పై 63 సంస్థల చెల్లింపు వాటా ధనం మొత్తం కూడా పెరిగినట్లు శ్రీ నాథుడా వివరించారు. ఆ పెరుగుదల 1972-73లో గల 200 కోట్ల 40 లక్షల నుండి 1973-74 నాటికి 213 కోట్ల 30 లక్షలకు, 1974-75 నాటికి 261 కోట్ల 10 లక్షలకు చేరింది.

ఇరాక్ నుండి 30 లక్షల టన్నుల చమురు దిగుమతి

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

ఇరాక్‌నుండి 30 లక్షల చమురు దిగుమతి చేసుకోవడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఇరాన్ నేషనల్ ఆయిల్ కార్పొరేషన్ మధ్య ఇటీవల ఒప్పందంపై సంతకాలు జరిగాయని పెట్రోలియంశాఖ ఉపమంత్రి శ్రీ తెర్.ఆర్. అన్సారీ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

మనదేశం బహ్రయ్ అరబ్ ఎమిరేట్స్ నుండి 10 లక్షల టన్నులు, సవూదీ అరేబియా నుండి 10 లక్షల 10 వేల టన్నుల క్రూడాయిల్ దిగుమతి చేసుకొనగలదని కూడా ఆయన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానంచెప్తూ తెలియజేశారు.

బొంబాయితీరంలో చమురు ఉత్పత్తి త్వరలో ప్రారంభం

న్యూఢిల్లీ. మే 10 (సమాచార్)

వర్షాకాలం ప్రారంభం కావడానికి ముందే బొంబాయి తీరజలాలలో చమురు ఉత్పత్తి ప్రారంభం కాగలదని కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

బొంబాయి తీరంలో చమురు ఉత్పత్తి కార్యక్రమం నిర్ధిత కార్యక్రమం ప్రకారం కొనసాగుతున్నదని. అక్కడ రెండువావులలో చమురు ఉత్పత్తి ప్రారంభకాగలదని శ్రీ మాలవీయ చెప్పారు.

బొంబాయి తీరంలో రోజుకు 8 వేల పీపాల చమురుఉత్పత్తికాగలదని తరువాత దశలలో ఇదిమరింతకి మరుగుతాయం పెరుగగలదని ఆయన వివరించారు.

లెబనాన్‌లో మళ్ళీ భీషణ పోరాటం

బీరూట్. మే 10 (యునైటెడ్)

లెబనాన్ రాజధాని బీరూట్‌లో నేడు మళ్ళీ భీషణ సమరం ప్రారంభమైంది. దీనితో మారిన అధ్యక్షుడు పర్కిపేకూ. వామపక్షదళాల అధినేత కమాల్ జంబ్లాట్‌కూ రాజీ అవకాశాలు మృగ్యమైనట్లు భావిస్తున్నారు.

బీరూట్‌కు తూర్పుగాగల కొండ ప్రాంతాలలో వామపక్ష. మితవాద దళాలకు మధ్య తీవ్రమైనపోరాటం సర్వత్రా సాగుతున్నాయి.

నిజామాబాద్ క్రొత్త గంజ్‌లో
ప్లాట్ల వేలము

తేదీ 6-6-1976 ఆదివారము రోజున ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు బహిరంగ వేలము జరుగును. ఇట్టి వేలములో పాల్గొన దలచినవారు, ఇట్టి వివరాలు నిజామాబాద్ మార్కెట్ ఆఫీస్‌లో తెల్సుకొనగలరు.

అధ్యక్షులు
మార్కెట్ కమిటీ
నిజామాబాద్

పంచాంగం

మంగళవారం, మే 11

శ్రీ దుర్మతి సంవత్సర వైశాఖ శుక్ల ద్వాదశి మధ్యాహ్నం గం. 12.00 నిమి వరకు. తదుపరి త్రయోదశి హస్త. మధ్యాహ్న గం.3.30 నిమి వరకు. తర్వాత చిత్త. వర్జ్యం రాత్రి గం. 10.37 నిమి నుండి గం. 12.08 నిమి వరకు.

ఉదయము ఏకాంత ప్రయత్నములకు, శుభము. కాదు. ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు శుభ ఫలితములనీయ జాలవు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు అనుకూలం నడలకూ శుభము.

వ్యాపారరంగం:- పెండింగుగారములు స్థాపకులు పేర్లు యదాతథముగా మందును మొనెలు నూనె గింజలు. దర తగ్గును. వస్త్ర. జనవరి ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, మే 11

పడలకూడని కార్యదీక్ష

త్రివిధ రాష్ట్రప్రభుత్వాల చీఫ్ సెక్రటరీల సమావేశం క్రిందటివారం ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగింది:- సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తీకరించిన అభిప్రాయాలతో దేశ ప్రజలందరూ పూర్తిగా ఏకీభవిస్తారు:- అత్యవసర పరిస్థితి ప్రకటించిన మొదటి మాసాలలో దేశ వ్యాప్తంగా అన్ని రంగాలలోనూ కానవచ్చిన క్రమశిక్షణ. అధిక కృషి మొదలైనవి క్రమంగా కొంత వరకూ నన్నగిల్లాయన్నారామె:- అక్షరాలా నిజం:- ఎమర్జెన్సీ ప్రకటించిన మొదటి రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఇతరత్రానూ నవ చైతన్యం వెల్లివిరిసి అంతకు పూర్వం అలసభావం హరించింది:- ప్రారంభంలో ఎమర్జెన్సీ వల్ల చాలా సత్ఫలితాలు వచ్చాయన్న వాస్తవాన్ని నిష్పాక్షికులు కాదనలేరు:- దేశానికది ఒకరకంగా 'షాక్ ట్రీట్ మెంట్' ఇచ్చింది'- ప్రభుత్వకార్యాలయాలు చురుకుగా పని చేయడం ప్రారంభించాయి:- ఆర్థిక రంగంలో దొంగ వ్యాపారులు, సరుకుదాచేసే వారు, బ్లాక్ మార్కెట్ వర్తకులు నిజంగా భయపడ్డారు:- అలాంటివారి స్థావరాలమీద రహస్య నిధులమీద అధికారులు ముమ్మరంగా దాడులుజరిపి నల్లధనం బైటపడను కొంతవరకుతగ్గించారు. ఎమర్జెన్సీ ఫలిత మాయని ద్రవ్యోల్బణం అరికట్టబడడమేగాక దాన్ని తిరోముఖం కూడా పట్టించారు:- స్వర్గధర్మ కార్యకలాపాలూ పన్నుల ఎగవేతదార్ల పన్నాగాలూ నిరోధించబడ్డాయి:- జీవనావసర వస్తువుల కొన్నింటి ధరలైనా తగ్గుముఖంపట్టాయి:- పేటన్నిటినీ మించిన విశేషం మరొకటి ఉంది:- అదే ముఖ్యమైనది:- ఎమర్జెన్సీ ప్రకటన ద్వారా, దానిననుసరించి ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా దేశంలో నైతిక పునరుజ్జీవనం వస్తుందని ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం సామాజిక జీవనాన్ని మార్చివేస్తుందని ప్రజాసామాన్యంలో ఆశలు మొలకలెత్తాయి:- ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ఒకానొక అంశాన్ని పదే పదేనొక్కివక్కాణించారు:- కొందరువ్యక్తుల స్వేచ్ఛ స్వేచ్ఛ పాక్కులు ముదలైన పాటన్నిటికంటే జాతి ఉమ్మడి శ్రేయస్సు, ముఖ్యంగా దళితవర్గాల వారి సంక్షేమం ఎక్కువ ముఖ్యమన్నారు:- ఇరవైసూత్రాల కార్యక్రమం దాసకదేశ్యేయం కాదనీ ఒకానొక మూలధ్యేయాన్ని సాధించడానికి ఉపకరణ మాత్రమేననీ స్పష్టీకరించారు:- దేశంలోని అత్యధిక ప్రజల కటిక దారిద్ర్యాన్ని నిర్మూలించి వాళ్ళు కూడా కనీస సౌకర్యాలు అనుభవించే స్థాయికి తీసుకురావాలి.- సామ్యవాద సమాజాన్ని స్థాపించాలి:- ఇరవైసూత్రాల కార్యక్రమమనునది కేవలం మంత్రివులెలా జపించడానికి కాదు:- దాన్ని కార్యక్షేత్రంలో అమలు జరుపాలి:- అలా జరగాలంటే దాని బాధ్యత స్వీకరించిన వారికి అకుంఠితమైన కార్యదీక్ష, జీరలేని చిత్తశుద్ధి, రుజువర్తన, కార్యక్రమం వల్ల చెక్కు చెదరని విశ్వాసం మొదలైవన్నీ ఉండాలి:- ఎమర్జెన్సీ అంటే కేవలం ప్రభుత్వ కార్యాలయాల, సిబ్బంది నిర్ణీత సమయానికి పనికి హాజరు కావడం, పని వేళ పూర్తి అయ్యేవరకూ అక్కడ కూర్చోవడం మాత్రమే కాదు:- అంతర్యంలో హృదయపరివర్తన రావాలి:- అది రానంతవరకు కేవలం బాహ్యమైన క్రమశిక్షణ మహత్తర ఫలితాలను సాధించనేరదు:- పాక్ ట్రీట్ మెంటువలె ఉద్దేశించబడిన ఎమర్జెన్సీ కనీసం కొన్ని సామాజిక రుగ్మతలనైనా శాశ్వతంగా కుదర్చగలగాలి:-

అయితే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు హెచ్చరించినట్లు మొదట్లో కానవచ్చినఉత్సాహం ప్రస్తుతం సన్నగిల్లింది:- అనేక రంగాలలో పరిస్థితులు యథాపూర్వస్థితికి వచ్చేశాయి:- ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంలో తిరిగి పెనుకటి అలసత్వం, మాంద్యం ప్రవేశించాయని ప్రధాని హెచ్చరించారు:- రాష్ట్రప్రభుత్వాల నిర్వహణలో చీఫ్ సెక్రటరీల పాత్ర కీలకమైనదిగనుక ఈ విషయాలన్నిటినీ వాళ్ళు ఆలోచించి పరిష్కారాలు సూచించాలని ప్రధాని చెప్పారు. పాలనా వ్యవస్థను సంస్కరించడానికిఇంతవరకూ ఎన్నో కమిషన్లునియోగించబడ్డాయి, వాటి నివేదికలూ వెలువడ్డాయి:- ఆచరణలో మాత్రం ఫలితం ఏదీ లేదని ప్రధాని అన్నారు:- పరిపాలనా యంత్రాంగమనేది కేవలం సిబ్బందిస్వప్రయోజనాలకే ఉద్దేశించబడింది కాదనీ అది ప్రజల సంక్షేమాన్ని సాధించాలనీ ఆమె గుర్తు చేశారు:- పరిపాలనా యంత్రాంగంలోముఖ్యంగా క్రిందిస్థాయిలోవ్యవస్థాకరమైన మార్పులు వస్తేగాని ప్రజాశ్రేయస్సును సాధించడం కష్టమన్నారు:- బ్యూరోక్రాటిక్ మనస్తత్వం అని ఒకటుంది:- ప్రభుత్వాధికారులలో నేటికీ అది బలీయంగా ఉంది:- ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దితేతప్ప ఇరవైసూత్రాల ఆర్థికకార్యక్రమాన్ని విజయవంతం చేయడం కష్టతరమవుతుంది:- ఏ ధ్యేయాన్ని సాధించడానికైనా దానికి కావలసిన ఉపకరణాలు ఉండాలి:- అని చక్కగా ఉన్నప్పుడే సత్ఫలితాలు వస్తాయి:- నూతన ఆర్థిక కార్యక్రమంలో ప్రజలుఇతోధికంగా పాల్గొనాలంటే వారితో ప్రభుత్వ సిబ్బంది కలిసిమెలిసి వ్యవహరించి ఉత్సాహాన్ని పెంపొందించాలి:- పరిపాలనా వ్యవహారాలలో అనవసర కాలహరణ జాప్యాలుతొలగించివేయాలి:- ఎమర్జెన్సీప్రారంభంలోని కార్యదీక్ష ఉత్సాహమూ సడలకుండా ఉండడానికి ప్రధాని సముచిత చర్యలు తీసుకోవడం అవసరం.

వ్యాయామ క్రీడల్ని ప్రోత్సహించడానికి ప్రతి పంచాయత్‌లో యువజన క్లబ్

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ప్రతిపంచాయత్‌లోను యువజనక్లబ్‌లను ఏర్పాటుచేసి స్థానిక ఆటల పోటీలను ప్రోత్సహించాలని రాష్ట్రప్రభుత్వాలను కోరినట్టు నేడు లోక్‌సభలో విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ అరవింద్ నేతమ్ తెలియజేశారు.

కేంద్రప్రభుత్వం ఆయా ప్రాంతాలలోని ఆటలను క్రీడలను ప్రోత్సహించడానికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాలను కోరినట్టు ఆయన వివరించారు. వివిధ ఆటలు క్రీడలపట్ల ప్రజలలో ఆసక్తిని అభిరుచిని పెంపొందించేయాలని ఈ సందర్భంగా రూపొందించిన మార్గదర్శకసూత్రాలను పాటించాలని రాష్ట్రప్రభుత్వాలను కోరడం జరిగింది.

శ్రీ కె. మలన్న వేసిన ప్రశ్నకు మంత్రి నేతమ్ సమాధానమిస్తూ వ్యాయామ క్రీడలను అభివృద్ధి పరచడంద్వారా ప్రజలలో శరీర దార్ఢ్యాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించాలని క్రీడలు ఆటల పోటీలద్వారా ఉన్నత ప్రమాణాలను సృష్టించాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. క్రీడలను అభివృద్ధి పరచడంలో ప్రభుత్వ విధానాన్ని వివరించుతూ సమగ్రమైన ప్రకటనను ఆయన చేశారు.

1974 లో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ప్రతిరాష్ట్రప్రభుత్వం లేక రాష్ట్ర స్పోర్ట్స్ కౌన్సిల్ ఎంపికలలో 15 వందల యువకుల్ని క్రీడాకారులను తయారు చేయాలి బహుళ ప్రణాళికాంతంవరకు 30 లక్షల మంది యువతీయువకులు వివిధ ఆటలు వ్యాయామ క్రీడలలో పాల్గొనేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యాశాఖ ఉపమంత్రి నేతమ్ తెలియచేశారు.

1970-71 నుండి టోర్నమెంట్‌లద్వారా గ్రామీణ ఆటలను ప్రోత్సహిస్తున్నామని వివిధ ఆటలలో కళాశిక్షణ ఇవ్వడానికి ప్రత్యేకంగా క్రీడాల బోర్డ'ను తరగతుల్ని నిర్వహిస్తున్నామని, బ్లాక్, జిల్లా, రాష్ట్రీయ, జాతీయ స్థాయిలో టోర్నమెంట్లు జరుపుతున్నారని 1975-76 లో జరిగిన ఇట్టి టోర్నమెంట్‌లలో గ్రామీణ గిరిజన యువకులు దాదాపు పదులక్షల మంది పాల్గొన్నారని శ్రీ నేతమ్ ప్రకటించారు.

నాన్ జర్నలిస్టుల తాత్కాలిక సహాయం త్వరలో ప్రకటన

కొచ్చిన్, మే 10 (సమాచార్)

వార్తా పత్రికలలోను, వార్తా సంస్థలలోను పనిచేసే నాన్‌జర్నలిస్టు సిబ్బందికి తాత్కాలిక సహాయం చెల్లింపువిషయంపై పేజ్‌బోర్డు వచ్చే సమావేశంలో నిర్ణయం గైకొనవచ్చునని పేజ్‌బోర్డు సభ్యుడు, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు శ్రీ వి. వి. తగవతి నేడు ఇక్కడ చెప్పారు. జర్నలిస్టులకు తాత్కాలిక సహాయం చెల్లింపుపై తుదినిర్ణయం గైకొనడానికి కిరీకాంత కాలం ఎట్టవచ్చునని ఆయన చెప్పారు. ఈయన జర్నలిస్టుల పేజ్‌బోర్డులో కూడా సభ్యుడు.

రాతి యుగంలో బుంటల వాడకం

టిమ్‌బక్టూ(జైయిర్) 10 (సమాచార్)

భోపాల్ ప్రాంతంలో నదీలోయ సంపత్సరాలక్రితం నివసించినమధ్య రాతియుగం మానవులకు బుంటల ఉపయోగం తెలుసును.

పశు పలాలను, వేటాడిన జంతువుల్ని, చిన్న పందుల్ని తుబుట్టలలో వాడు తీసుకుని వెళ్ళేవాడు. ఒక స్థలంనుండి మరో స్థలానికి వెళ్ళేప్పుడు తమ పిల్లల్ని ఈ బుట్టల్లో కూర్చుండబెట్టిమోసుకొనివెళ్ళేవాడు.

విక్రమ్ విశ్వవిద్యాలయం పురాతత్వ పరిశోధక బృందం వారు ఇటీవల జరిపిన త్రవ్వకాలలో బుట్టలు వివిధ పరిమాణాలకు సంబంధించిన పర్ల చిత్రాలు లభ్యమైనవి. ఆ కాలంలో విదుం నేకరణ ఉండేదని, ప్రజలు తమ దీపంమీద తలమీద పంచల్ని వేసుకొని వెళ్లినట్టున్న ఈ చిత్రాలు తెలుపుతున్నాయి.

మధ్యరాతి యుగంలో పర్వత ప్రాంతాలలో నివసించే వారు సైదాశాలలోని వ్యవసాయ పద్ధతులతో సంబంధం ఏర్పరచుకున్న తర్వాత (కి వేలమంది సం వేల ఏళ్ల క్రితం) వారి జీవన విధానాలలో మార్పులు వచ్చాయనీతః చిత్రాలవల్ల ద్యోతకం అవుతున్నట్టు డాక్టర్ వి. ఎస్. వాకాంకర్ తెలియ చేశారు.

ఉద్యోగులకు కన్సెషన్‌పై ప్రయాణ సౌకర్యాల కల్పన

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

దేశంలో దూరితాన్ని అభివృద్ధిగావడం ద్వారా జాతీయ సమైక్యతకు దోహదం చేకూర్చాలని లోక్‌సభలో నేడు పద్మజా నూచించారు.

దూరితం, పారవిమానయానాలకు పదులపై పర్సు ప్రారంభిస్తూ పి.పి.టి. పద్మజా రాణి శ్రీమతి పార్వతీకృష్ణన్ ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులలో పర్యటనా కిని పెంపొందించడానికి కన్సెషన్ రేట్లతో ప్రయాణసౌకర్యాలు కల్పించాలని సూచించారు.

మాతనంగా విమానయానంపొందిన అమ్రికా దేశాలమండి టూరిస్టులు మనదేశానికి రావడానికి ప్రత్యేకంగా ప్రోత్సహించాలని కూడా ఆమె సూచించారు.

అసియా, అమ్రికా, అరేబియాలనందలి దేశాలలో టూరిస్టు కార్యాలయాలను ఏర్పాటుచేయాలని కూడా శ్రీమతి పార్వతీ కృష్ణన్ సూచించారు.

రైళ్ళలో శాకాహార భోజనం ధర జూన్‌నుండి తగ్గింపు

న్యూఢిల్లీ, మే 10

ఫ్రెయిన్‌లలో సరఫరాచేసే శాకాహార ప్లేటు భోజనం పొట్లాల ధరలు జూన్ ఒకటవ తేదీనుండి తగ్గిస్తారని రైల్వే ఉపమంత్రి శ్రీ భూటాసింగ్ నేడులోక్‌సభలో చెప్పారు. ధర ఎంత తగ్గించేదీ ఆయన చెప్పలేదు.

పన్నుల వసూలు

హార్యానా, మే 10

హార్యానా సమితిలోని తుంగతుర్తి పంచాయితీలో ఈ సంవత్సరం నూటికి నూరుశాతం పన్నులు వసూలుఅయ్యాయని మిగతాగ్రామపంచాయితీలలో కూడా త్వరలో పన్నులు పూర్తిగా వసూలు చేయాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎన్. పూర్ణచంద్రరావు సర్పంచులను కోరారు.

ఇరాన్ విమానం కూలిపోగా 17 మంది మృతి

హ్యూస్టన్ (స్పెయిన్) మే 10 (రాయిటర్)

వరసరవాణాచేస్తున్న ఇరాన్‌లో విమానంకూలిపోగా విమాన సిబ్బంది 17 మందీమరణించినట్టు తొలివార్తలను బట్టి తెలుస్తున్నది.

చక్కెర ఉత్పత్తి నాలుగు లక్షల టన్నులు తగ్గేసూచన

కలకత్తా, మే 10 (సమాచార్)

ఈ సంవత్సరం చక్కెర ఉత్పత్తి మూడు నాలుగు లక్షలటన్నుల తగ్గవచ్చునని వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ చెప్పారు.

గత సంవత్సరం 48 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయినదని ఈ ఏడాది 44 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి కాగలదని తానిస్తున్నారని శ్రీ జగజీవన్ రామ్ చెప్పారు.

చెరకు ఉత్పత్తిచేసే ప్రాంతాలలో సరదలవంటి ప్రకృతి విపత్తులు సంభవించడం వల్లనే చక్కెర ఉత్పత్తి తగ్గుతున్నదని ఢిల్లీకి బయలుదేరి వెళ్ళేముందు ఆయన చెప్పారు.

బిహార్ ముఖ్యమంత్రి పెండ్రాయితీలో ప్రకృతి వ్యవసాయ కృషి చేస్తున్నదని దేశంలో నియ్యం కొరత లేదనీ ఆయన అన్నారు.

మంథెన సమితిలో కరెంటు పథకం

మంథెన, మే 10

మంథెన సమితిలో ఇటీవల ఢిల్లీ గ్రామీణ విద్యుదీకరణ సంస్థకు చెందిన నివుంబంధం ఏర్పాటైన క్లస్టర్ పథకం సంతోషకరమైన ఫలితాలను జరిపింది. సమితిలోని దాదాపు నలభైగ్రామాలలో అదనంగా విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించడానికి 34 లక్షల అరు వేల రూపాయల వ్యయంతో రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డుతయారు పథకంపై పరిశీలన జరపడానికై ఈ బృందం ఇక్కడ పర్యటించింది.

గిరిజన ప్రాంతాల్లో పోస్టల్ సౌకర్యాలు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి పథకం క్రింద మరిన్ని వెనుకబడిన ప్రాంతాలలో పోస్టల్ సౌకర్యాలకల్పన జరుగుతుందని తంతితపాలాశాఖ వార్షిక నివేదికలో పేర్కొంటారు.

తిరుపతి దేవస్థానం విద్యాసంస్థల సిబ్బంది వేతనాలు హెచ్చింపు

తిరుపతి, మే 10

తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాసంస్థలలో పనిచేసే సిబ్బందికి రాష్ట్రప్రభుత్వ వేతన స్కేళ్ళు ఇవ్వాలని ఇటీవల జరిగిన దేవస్థానం ధర్మకర్తలసమావేశంలో నిర్ణయించారు.

శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాల పేదల సంస్కృతం, భారతీయ కళల కళాశాలగా మార్చాలనికూడా నిర్ణయించారు.

పెప్సెంబరులో అశాభోన్‌సే సినీ రజతోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

ప్రఖ్యాత హిందీ, నేపథ్య గాయకురాలు శ్రీమతి ఆశాభోన్‌సే నటన చిత్ర జీవిత రజతోత్సవం సెప్టెంబరు నెలలో ఇక్కడ ఘనంగా జరుగుతుంది రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అధ్యక్షతన సన్మాహక సంఘం ఏర్పాటైంది. ఈ సంఘానికి శ్రీ ఆర్ వి.రమణమూర్తి ప్రధాన కార్యదర్శి. శ్రీమతి ఆశాభోన్‌సే ప్రఖ్యాత హిందీ నేపథ్య గాయని లతామంగేష్కర్ సహోదరి.

చిక్కరాయలు చెర్వు

తిరుపతి, మే 10

1948లో గండ్లుపడిన చిక్కరాయలు చెరువును ఇటీవల మరమ్మతు చేసారు. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన చిక్కరాయలుపేరిట ఈ చెరువుని విజయనగర సామంతులు నిర్మించారు.

గిరిజన ప్రాంతాల్లో పోస్టల్ సౌకర్యాలు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి పథకం క్రింద మరిన్ని వెనుకబడిన ప్రాంతాలలో పోస్టల్ సౌకర్యాలకల్పన జరుగుతుందని తంతితపాలాశాఖ వార్షిక నివేదికలో పేర్కొంటారు.

తిరుపతి దేవస్థానం విద్యాసంస్థల సిబ్బంది వేతనాలు హెచ్చింపు

తిరుపతి, మే 10

తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాసంస్థలలో పనిచేసే సిబ్బందికి రాష్ట్రప్రభుత్వ వేతన స్కేళ్ళు ఇవ్వాలని ఇటీవల జరిగిన దేవస్థానం ధర్మకర్తలసమావేశంలో నిర్ణయించారు.

శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాల పేదల సంస్కృతం, భారతీయ కళల కళాశాలగా మార్చాలనికూడా నిర్ణయించారు.

ఆర్థిక సమానత్వ సాధనకే ప్రధాని ఆర్థిక కార్యక్రమం

మంత్రి జి. వెంకటస్వామి వివరణ

నాగపూర్, మే 10 (సమాచార్)

దళిత పేదవర్గాల మధ్యగల అంతరాన్ని తొలగించి సమానత్వాన్ని సాధించడమే ప్రధాని ఆర్థిక కార్యక్రమ ముఖ్యోద్దేశ్యమని సమాజంలోని బలహీనవర్గాల సంక్షేమ కార్యక్రమాలను అమలుపరచడానికి దేశంలోని ప్రతిఒక్కరు కృషిచేయాలని కేంద్ర పునరావాస శాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ఇక్కడ అన్నారు.

అఖిలభారత షెడ్యూల్డుకులాల, గిరిజనుల, వెనుకబడిన తరగతుల, దళిత వర్గాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాగపుర మహాసభలకు మంత్రి శ్రీ వెంకటస్వామి ప్రారంభోత్సవం చేశారు.

దేశంలోని సాంఘిక విప్లవోద్యమ శక్తులను సమీకరించడానికి ప్రధాని చేపట్టిన కార్యక్రమాలను ఆయన అభివర్ణించారు.

కాకినాడలో క్రీడోత్సవాలు

కాకినాడ, మే 10

మూడురోజులపాటు జరిగే క్రీడోత్సవాలకు జిల్లా కలెక్టర్ శ్రీ యు.వి. రామచంద్రరావుమెమ్మప్రారంభోత్సవంచేసారు జిల్లాలో పంచాయతీరాజ్ సంస్థల వార్షికోత్సవాలలో భాగంగా ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నారు. కాపన పట్టుబడి శ్రీ కుడిపూడి ప్రభాకరరావు అధ్యక్షత వహించారు.

గతఏడాది ప్రపంచ వాణిజ్యంలో మాంద్యం

జెనీవా, మే 10 (రాయిటర్)

1948 లో ప్రపంచమార్కెట్ సరకుల రేట్లు వాణిజ్యం వ్యవహారాలపై అంతర్జాతీయ స్థాయి ఒప్పందం కుదిరిన తరువాత తొలిసారిగా గత ఏడాది అంతర్జాతీయ వాణిజ్యంలో గణనీయమైన మాంద్యం కానవచ్చింది. క్రిందటేడు ప్రపంచదేశాలలో నెలకొనివున్న ఆర్థిక మాంద్యమే ఇందుకు కారణమని ప్రపంచవాణిజ్యం పర్యవేక్షక సంస్థ నివేదికలో వెల్లడించింది.

భవనాల నిర్మాణానికి చౌక రకం సామగ్రి

రఘురామయ్య సలహా

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

మనదేశంలోని లక్షలాది ప్రజలకు ఇతర పరమానదేశాల ప్రజలకు చౌకగా ఇష్టకట్టుకోవడానికి వీలుగా ఉపయోగపడేలివిన నిర్మాణ సామగ్రిని కనుగొనాలని కేంద్ర పనులు గృహవసతి శాఖమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు కోరారు.

భవనాల నిర్మాణంలో ప్లాస్టిక్స్ ఉపయోగం గురించి వారంరోజులు జరిగే గోష్ఠికి శ్రీ రఘురామయ్య ప్రారంభోత్సవంచేశారు. వర్తమానదేశాల జనాభా రోజురోజుకూ పెరుగుతున్నదని వీరి గృహవసతి అవసరాలు తీర్చడానికి ఉన్న వనరులు దాదాపులేవని అందువల్ల భవనాల నిర్మాణ పరిశ్రమలో ప్లాస్టిక్స్ వినియోగాన్ని పెంచడానికి ఎక్కువ శ్రద్ధ చేయాలని కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య అన్నారు.

ఈ గోష్ఠిని జాతీయ భవనాల నిర్మాణ సంస్థ, కేంద్ర ప్రభుత్వ పనులు గృహవసతిశాఖ, సమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేస్తున్నది. దీనిలో 15 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. భవనాల నిర్మాణంలో ప్లాస్టిక్స్ ఉపయోగానికి సంబంధించిన సాంకేతిక వివరాలను ఈ గోష్ఠిలో చర్చించుతారు.

విస్తృత ప్రాతిపదికపై కుటుంబ నియంత్రణ పథకాల అమలు

హైదరాబాద్, మే 10

జిల్లావైద్యశాఖ అధికారులు, అదనపు జిల్లా వైద్యశాఖాధికార్ల సమావేశం హైదరాబాద్‌లో రాష్ట్ర కుటుంబనియంత్రణ కేంద్రంలో జరిగింది. ఆరోగ్య, గృహముఖ్యసచివ్ పరిపాలనశాఖ కార్యదర్శి శ్రీ బి. వి. గంగోపాధ్యాయ అధ్యక్షత వహించారు.

కేంద్రప్రభుత్వ కుటుంబనియంత్రణ కమిషనర్ శ్రీమతి వరళ గ్రోవర్ మే 4 న సమావేశంలో ప్రసంగిస్తూ కొత్త జనాభా విధానాన్ని వివరించారు. జాతీయ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి జిల్లా పరిషత్తులు, స్థానికసంస్థలు, వ్యక్తులు వంధ్యత్వ కూడా పాల్గొనేవిధంగా చేయాలని ఉద్బోధించారు.

సంయుక్త కార్యదర్శి డా. యస్.ఆర్. వి. స్వామి, వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్, డా. యస్. యన్. మాథూర్, అదనపు డైరెక్టరు శ్రీ సి. వి. రమణి తర్వాత లో పాల్గొన్నారు. రాష్ట్రానికి నిర్దేశించిన 6 లక్షల కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలను సాధించడానికి మండలు, పథకాలు, ప్రోత్సాహక పథకాలు, రాబోయే నిర్బంధి మొదలైన విషయాలమగూర్చి చర్చించారు

ఇద్దరు అంతకు తక్కువ పిల్లలున్న వారు శస్త్రచికిత్సకు అంగీకరించేవరకలో రు. 100లు, ముగ్గురుపిల్లలు వున్నవారికి రు. 50 లు, 5 గురు అంతకు ఎక్కువ మంది వున్నవారికి ప్రోత్సాహక పారితోషికము ఇస్తున్నారు.

రాజారంలో అగ్నిప్రమాదం

జగిత్యాల, మే 10

జగిత్యాలతాలూకా రాజారంలో ఈనెల ఆరవతేదీన జరిగిన అగ్నిప్రమాదంలో బలహీనవర్గాలకుచెందిన 37 ఇండ్లు కాలిపోయి 32 కుటుంబాలు నిరాశ్రయులయినారు. లక్షరూపాయలమేరకు ఆస్తి నష్టం కలిగిందని అంచనా వేశారు.

ఆకాశవాణి

బుధవారం 12-5-1976

హైదరాబాద్-ఎ

ఉదయం 6.02 మంగళధ్వని కార్యక్రమ వివరణ ఉదయం 7.30కు తిరిగి మధ్యాహ్నం 1.00 చిత్రసీమ ఉదయం 8.30కు, మధ్యాహ్నం 12.05కు తిరిగి సాయంత్రం 5.45కు ఏ. కువ్వపాణి పదోలిన్ మధ్యాహ్నం 12.40 కార్మికుల కార్యక్రమం ప్రగతివరంలో మెదక్ కిలారూపకం 1.30కు మహిళామజాలు భారత్ నగర్ మహిళామండలి సమర్పించు కదంబ కార్యక్రమం. రాత్రి 7.15 ఇల్లు-వాకిలి వ్యవసాయ పాఠశాల అలి పరిపంట-యాజమాన్య పద్ధతులు నిర్వహణ డాక్టర్ డి. వి. శేషు 8.00 మీతుకోరిన పాటలు 9.45 అమరవాణి.

హైదరాబాద్-బి

ఉదయం 6.30 కార్యక్రమ వివరణ 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ మధ్యాహ్నం2.00 ఎస్.పి. పాడర్ ద్వారా 2.20 ఏర్పిగానే 2.30 బంగారీదాయి గానం.

యువవాణి

ఉదయం 7.00 కార్యక్రమ వివరణ 7.05 హిందుస్థానీ సంగీతం వర్ధాపేన్: గానం 7.20 విశ్వవిద్యాలయం విద్యార్థులకు 7.50 తరుణి తరంగిణి స్వాముతపరరకన పి. మధుమాధవరావు చేయని తప్పులకు శక పి. వి. విజయకుమార్ కథ చిత్రసీమ పాయంత్రం 6.25 ఆంగ్లదాటిక 7.05 ఇంద్రధనస్సు కల్పనల్లి.

విజయవాడ

ఉదయం 6.00 ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని మోక్షగుండ రామాయణ కీర్తనలు, భజనలు ఉదయం 7.45 కు మధ్యాహ్నం 11.45 కు తిరిగి 1.00 కు చిత్రతరంగిణి ఉదయం 8.30 కు మధ్యాహ్నము 12.05 కు అదికార్ల నరసింగరావు గానం మధ్యాహ్నం 2.10 కల్పలత శ్రోతలు కోరిన పాటలు సాయంత్రం 5.45 కు తిరిగి రాత్రి 9.30 కు లలిత సంగీతం ఎమ్. బాలుక్కిజీ, రాత్రి 8.15 పిఠాపురంగారి సంపారం. 9.15 ఆంగ్ల ప్రసంగం 9.45 అమరవాణి కాదంబరి సంస్కృత నాటకం రచన కె.ఎ.పి.పై, దీక్షితులు.

విశాఖపట్టణం

ఉదయం 6.05 భక్తిరంజని శ్రీమద్ విశ్వకర్మ మహాత్మ్యం. దాశరథి శతకం నుండి పద్యపఠనం పుష్పాంజలి భక్తి గేయాలు 7.45 మధురిమ. మధ్యాహ్నం 11.03 మధురిమంజరి. సాయంత్రం 5.45 ఎ.వి. శతగోపన్ గానం వళని విజయలక్ష్మి గానం రాత్రి 8.00 రాగలహరి 9.30 టి.ఎస్. కృష్ణన్ వయోలిన్.

కడప

ఉదయం 6.10కి భక్తిరంజని శ్రీవయోమి రమురామం. రామాయణగానం నవాబ బ్రహ్మేంద్ర కీర్తనలు 7.30 కర్ణాటక సంగీతం డాక్టర్ ఎమ్. బాలమురళీకృష్ణ గానం. 1.00 సంగీతామృతం ఓలేటి వెంకటేశ్వర్లు గానం. సాయంత్రం 5.45 ప్రాంతీయ సంగీతం 8.00 అలిశి చిత్రగీతాలు కోరినపాటలు.

టెలివిజన్ కార్యక్రమం

రాత్రి 8.30నుండి 9.10 గంటలవరకు పనయోగికి ముందుగానే వీక్షణంచేయడం వలన లాభాలు శ్రీనివాస్ పాడ్యమండలి వారి "కృష్ణలీలలు" నాటకం మంచి ఒక దృశ్యం. "కాలిడ్ రజాపాడిన పుణ్యరచన వాగ్గేయ హల్వి.

నిర్మల్ లోపశు వైద్య శిక్షణ కేంద్రం

ఆదిలాబాద్, మే 10

నిర్మల్ పట్టణం ఆదనత్రిలో ఏర్పాటు చేసిన పశువైద్య శిక్షణ కేంద్రానికి జిల్లా పశువైద్య శాఖాధికారి డాక్టర్ ఎస్. తిరుపతయ్య ప్రారంభోత్సవం చేశారు. ఆరువేలకు పాటు నిర్వహించే ఈ శిక్షణ కేంద్రానికి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలనుండి అభ్యర్థులు పాల్గొన్నారు.

19మంది సంతానం తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్

కడప, మే 10

19 వ సంతానాన్ని ప్రసవించిన అనంతరం ఒక ముస్లిమ్ మహిళ ఇటీవల కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నది. ఆమెకర్ర కడప ముస్లిమ్ మాజీ కౌన్సిలర్. ఆమె ఆపరేషన్ చేయించుకోవడం ఆయనకు అంతగా నచ్చలేదు.

చప్పాలా గని ప్రమాదబాధితులకు సహాయక చర్యలు

దాదాపు ముగిసినట్లు ప్రకటన

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

చప్పాలాగని ప్రమాదంలో మృతులైనవారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం చెల్లింపడం, ఉచితంగా ఆహార పదార్థాల పంపిణీ మంచినీటి సరఫరా ఏర్పాట్లవంటి సహాయక చర్యలు దాదాపు ముగిసినట్లేనని అధికారులు ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు. మృతుల భార్యా పిల్లలలో అర్హులైన 378మందికి ఉపాధికల్పించినట్లు ఈ ప్రకటనలో వివరించారు. 1976 మార్చి వరకూ ఎక్స్ గేషియా, ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యుటీల రూపేణా మొత్తం 80 లక్షల 80 వేల రూపాయల దాన్ని పంపిణీ చేశారు. ఏప్రిల్ నెలాఖరుకు చప్పాలాగని ప్రమాదబాధితుల అత్

ఆదిలాబాద్‌లో గిరిజనుల సమగ్రాభివృద్ధికి సంస్థ

ఆదిలాబాద్ మే 10

ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన వంశీయుల శిక్షణాలు చేపట్టడానికి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఆదిలాబాద్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సంస్థ కార్యకలాపాలు జిల్లా కలెక్టరు శ్రీ కె.పి. మహాపాత్ర పర్యవేక్షణ క్రింద జరుగుతాయి. వ్యవసాయం పశుసంవర్ధన, హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు — వీటికి సంబంధించి గిరిజనాభివృద్ధి పథకాలను ఈ సంస్థ అమలు పరుస్తుంది గిరిజన వంశీయుల కాలనీ బస్టెండ్ మండి ఈ పథకాల అమలుకు అర్థిక సహాయం అందిస్తుంది: ఈ పథకాల అమలుకై ఈ సంస్థ పద్దు 21 లక్షల 87 వేల రూపాయలను ప్రభుత్వం ఉంచింది.

ఇప్పుడు కాలాకాలోని లక్కారం గ్రామం దగ్గర అయ్యమ్మకుంట వీటిపాడు దగ్గ పథకానికి గాను ఈ సంస్థ 43,700 రూపాయలు ఇస్తుంది. నూతుల త్రవ్వకం పంపులు వేయడం, ప్రయోగాత్మక క్షేత్రాల నిర్వహణ, ఇండిపండుల కొనుగోలు, గొర్రెల పెంపకం మొన్నగు పథకాలకుకూడా ఈసంస్థ సహాయపడుతూంటుంది చేసింది.

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

హైదరాబాద్, మే 10

ప్రభుత్వాన్నుంచి పొందిన వెకంటకి పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్పుల పథకం క్రింద 500 స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి జూన్ 15 లోపుగా దరఖాస్తులు పిల్చుకొనబడ్డ

నెలకు 500 రూపాయలకు మించకుండా ఆదాయం వున్నవారి పిల్లలకు అర్హత—ఆదాయం ప్రాతిపదికపై ఈ స్కాలర్ షిప్పులు ఇస్తారు. రాష్ట్రీయ ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ప్రాథమిక పరీక్ష జరిపి వాటిలో నెగ్గినవారిని సిఫారసుచేసిన ప్రాతిపదికపై 1976 అక్టోబరు 1వ తేదీ నాటికి 11-12 సంవత్సరాల వయస్సు గల్గిన పిల్లలకు అఖిలభారత ఎంపికజరిపి వాటిలో ఎంపిక అయినవారికి ఈస్కాలర్ షిప్పులు ఇస్తారు. ఇంగ్లీషు హిందీ, లేదా అభ్యర్థి కోరిన ఇంగ్లీషు రాయించబడిన ప్రాంతీయ భాషలలోనైనా ఈ పరీక్షలు జరుగుతాయి.

నిర్ణీత కనీసపు ప్రమాణాలను లోబడి జరిగిన ప్రాతిపదికపై, రాష్ట్రీయ, కేంద్ర పాలిత ప్రాంతాల అభ్యర్థులకు 50 శాతం స్కాలర్ షిప్పులను కేటాయిస్తారు. మిగతా వాటిని అఖిల భారత ప్రాతిపదికపై నిర్ణయిస్తారు. షెడ్యూలు కులాలవారికి 15 శాతం, షెడ్యూలు తెగలవారికి 5 శాతం స్కాలర్ షిప్పులు రిజర్వు చేశారు. 12 సంవత్సరాల విద్యాదశకు ఈ స్కాలర్ షిప్పు వర్తిస్తుంది.

ఎంపిక చేయబడిన స్కాలర్లు అందరికీ పూర్తి పాఠశాల ఫీజుల మొత్తాన్ని చెల్లించడం జరుగుతుంది. దానికి తోడు నెలకు 250 రూపాయలు అంతకు తక్కువ ఆదాయపు వర్గంలోగల స్కాలర్‌లకు జేబు ఖర్చు, హాస్టళ్ల యూనిఫారంతోపాటు, దుస్తుల అలవెన్సు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు పొందడానికి అర్హులవుతారు. ఈ స్కాలర్లకు ప్రయాణపు భత్యం కూడా ఇస్తారు.

విద్యాశాఖ డైరెక్టరు నుండి పొందిన నిర్ణీత దరఖాస్తు పారమంలో 19-6 జూన్ 15వ తేదీకి ముందుగా అందునట్లుగా దరఖాస్తులను పంపవలెను.

గొర్రెల పెంపకానికై తాండూర్ రైతులకు ప్రత్యేక రుణాలు

తాండూరు, మే 10

వన్నకాడు రైతుల ఆర్థికాభివృద్ధి నిమిత్తం పశుసంవర్ధక యూనిట్. దుక్కాపూర్, కందినెల్లి విశ్వనాథపూర్ గ్రామాలను ఎంపిక చేసి, 71 మంది వన్నకాడు రైతులకు గొర్రెల పెంపకమునకు ఒక్కొక్కరికి 2150 రూపాయలచొప్పున 1 52,650 రూపాయల రుణాలను ఎంపికి చేసినట్లు స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు తాండూర్ శాఖ మేనేజరు శ్రీ పి. సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. ఈ పద్ధతి క్రింద వన్నకాడు రైతుల ఆర్థికాభివృద్ధి నిమిత్తం 42,942 రూపాయలు లభించినవారికూడా ఆయన చెప్పారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ పి. రామ్మూర్తి రైతుల దరఖాస్తులను పరిశీలించి రుణాలకై సిఫార్సు చేశారు. ఇటీవల పాడిగేదెల కొనుగోలుకూడా ఒకవ్యక్తికి 12000 రుణం మంజూరు చేశారు.

గూడెం గ్రామంలో 100 ఇండ్లు దగ్ధం

హైదరాబాదు, మే 10

లక్షెట్టిపేటలోని గూడెం గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో 70 పూరి ఇండ్లు, 11 పక్కా ఇండ్లు, 19 పశువుల కొట్టాలు మొత్తం 100 ఇండ్లు కాలిపోయినవి. 30 వేల నగదుతోసహా ఆహార దాన్యాలు, పశుగ్రాసం, వ్యవసాయ పనిముట్లు, వస్త్రాలు సర్వం మంటలు కాహుతి అయినవి.

84 హరిజనకుటుంబాలతోసహా మొత్తం 88 కుటుంబాలవారు నిర్వాసితులైనారు. ఇంట్లో పెద్దవాళ్ళెవరూ లేనప్పుడు మంటల్లోమండి బయటికి వచ్చిన మంట తీ పొరపాటున అగ్ని ప్రమాదానికి దారి తీసింది.

మంచిర్యాల మండి ఫైరింజన్ తెప్పించారు. కాని ఫలితం లేకుండా పోయింది.

గూడెం కన్నెపల్లి ప్రజలే సహాయక తక్కువలు ప్రారంభించారు.

లక్షెట్టిపేట సమితి మాజీఅధ్యక్షుడు శ్రీ మురళీమోహనరావులాంటివారు 33 క్వింటాళ్ల బియ్యం, 40 బండ్ల పశుగ్రాసం పంపి పెట్టారు.

అధికారులు నష్టం అంచనాలు వేస్తున్నారు.

అధికార భాషా కమిషన్ పర్యటన

హైదరాబాద్, మే 10

అధికార భాషా కమిషన్ ఈనెల 19 నుండి 27 వరకు ఏలూరు, విజయవాడ, శ్రీకాకుళం, చింతపల్లి, పీలేరు, తిరుపతి, కాకినాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలలో పర్యటిస్తుంది.

ఈ కమిషన్‌కు శ్రీ కాపిలాలగోపాల కృష్ణయ్య అధ్యక్షులు. శ్రీయుతులు దాశరథి, ఎస్.టి.పి.వి. కూర్మాచార్యులు, ఎస్.వి. జగన్నాథం, ఎం. ఎల్. ఎ. కంఠంపాటి సత్యనారాయణ, సభ్యులు. జి. రామకృష్ణారావు కార్యదర్శి.

కొనుగోలు వ్యవహారాల మండలిలో ప్రాతినిధ్యానికై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

దక్షిణ భారత ప్రాంతీయ కొనుగోలు అమ్మకపు వ్యవహారాల మండలిలో రాష్ట్రవాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్యకు ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సమాఖ్య ప్రతినిధి వర్గం తన్ను ఇక్కడ కేంద్ర వర్తకశాఖ, షిపింగ్ సహాయ కల్పనశాఖ మంత్రి శ్రీ రాజ్ తిలక్ సింగ్‌ను కలుసుకొని కోరింది.

పాతనగరం రచయితల సంఘం సాహితీ సమావేశం

హైదరాబాద్, మే 10

హైదరాబాదు పాతనగర రచయితల సంఘం సాహితీ సమావేశం ఈ నెల 2వ ఆదివారం. మధ్యాహ్నం 2 00 గంటలకు శ్రీ రాజగోపాల్ అధ్యక్షతన జరిగింది శ్రీ మరింగంటి పాండురంగాచార్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

"అత్యుత్తమ కవితా యుగం" అన్న అంశం మీద శ్రీ ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ అత్యుత్తమ సాహిత్యానికి దారితీసిన పరిస్థితులను, కవిత్వం నుండి అత్యుత్తమ కవిత్వం ఎలావచ్చింది తెలిపారు. 1948 లో అత్యుత్తమ రచయితల సంఘం ఏర్పడిందనీ అప్పటినుండి తెలుగుసాహిత్యంపై అత్యుత్తమ రచన చెరగని ముద్ర వేసిందని తెలిపారు.

"అమెరికన్ సాహిత్యం లో అణిముత్యం" అన్న విషయంపై శ్రీ చింతబట్ల సుదర్శన్ ప్రసంగించారు. ప్రముఖ అమెరికన్ కవి రాబర్ట్ ఫ్రాస్ట్ కవితా తత్త్వాన్ని, ఆయనకు అమెరికన్ సాహిత్యంలో ఉన్న సుస్థిర స్థానాన్ని గురించి సోదాహరణంగా వివరించారు.

క్లుప్త గోష్ఠి కార్యక్రమంలో శ్రీయుతులు శ్రీధర్, జగదీశ్వర స్వామి, మనోహర్, ఎస్వీ సత్యనారాయణ, ఆర్. వి. రామారావు, మాధవరావు, చింతబట్ల సుదర్శన్, నేతుపతి: రాజగోపాల్, ఎం. ఎ సత్యనారాయణ మున్నగువారు పాల్గొన్నారు.

ఆ తర్వాత చింతబట్ల సుదర్శన్ రాసిన, "మంచుపూలు" (కవిత), "ఓ ఉదయం" "మనుషులు" (నాటికలు) అన్న మూడు కవితా పుస్తకాలను ఎస్వీ సత్యనారాయణ ఆవిష్కరించారు.

శ్రీధర్, జగదీశ్వరస్వామి, పాండురంగాచార్య, సుదర్శన్ తమస్వీయ కవితలు వినిపించారు.

కొత్తగూడెంలో నేత్ర చికిత్సా శిబిరం

కొత్తగూడెం, మే 10

స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరం శుక్రవారంనాటితో పూర్తయినది.

క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ డి. వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి గనుల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.యన్. రామన్ కూడా శిబిరం ముగింపు సభకు హాజరైనారు.

ఎరిసిన ప్రాంతాలలో వివిధంగా గిరిజనులకు బాలామందికి ఈ శిబిరంవల్ల ప్రయోజనం చేకూరినదని క్లబ్ కార్యదర్శి శ్రీ కె. ఎం. ఎల్ ప్రసాద్ చెప్పారు.

ఆమనగల్ సమితిలో పది రైతు శిక్షణ శిబిరాలు

'అవేర్' సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు

మహబూబ్‌నగర్, మే 10

పేదరైతులకు అధునిక వ్యవసాయ పద్ధతులలో శిక్షణనిచ్చే నిమిత్తం "అవేర్" సంస్థ ఆమనగల్ సమితిలో పది శిబిరాలను నిర్వహించబడుతున్నది ఈ పది శిబిరాలలో ఐదువందల మంది రైతులకు శిక్షణ ఇస్తారు.

కల్వకుర్తి తాలూకాలోని కరికల్ సమీపాన ఇటీవల ఇదువంటి ఒక శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా "అవేర్" అధ్యక్షుడు శ్రీ మాథిసన్ పై వివరాలను తెల్పారు. ఎరిగేషనల్ద్వారా కనగొన్న అధునికమైన వ్యవసాయ పద్ధతులను నిదుపేద రైతులకు తెలియచేసి వారి పేద్యాన్ని మరలుపరం చేయడంలో తోడ్పడడమే తమసంస్థ ధ్యేయమని శ్రీ మాథిసన్ చెప్పారు

సాగు క్షేత్రాలలో ఎనిచేసే మహిళల నిమిత్తం ఐదు శిబిరాలను ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లుశ్రీమాథిసన్ చెప్పారు

ఆదే సందర్భంలో రైతులను హైదరాబాద్‌లోని వ్యవసాయపరిశోధనాకేంద్రాలకు తీసుకువచ్చే ఉదువిక వ్యవసాయ పద్ధతులను గురించి ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక క్షేత్రాలలో తూ:చే కార్యక్రమం గూడా చేపట్టవలసినట్లు ఇవ్వవి ఈ బిరిప్ సం కాలంలోనే జరుపవలసినట్లు మహబూబ్‌నగర్ చెప్పారు.

కర్నూలుపహాడ్ "అవేర్" శిక్షణ శిబిరానికి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. కోటిపాండ్యన్ ప్రారంభోత్సవం చేశారు. కానన సభ్యుడు శ్రీ కె.పి. రెడ్డి అధ్యక్షత వహించారు. ఆమనగల్ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి. శ్రీ లింగారెడ్డి. ఎర్రిగుడులు ప్రసంగించారు. ఈ శిబిరానికి ఏభై మంది రైతులు హాజరయ్యారు.

శంకర జయంతి

హైదరాబాదు, మే 10

మలక్‌పేట స్టేట్ బ్యాంక్ కాలనీలోని శ్రీ విద్యావేదాంత సమితి ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన శంకరజయంతి ఉత్సవం జరిగినది. కాలనీ అధ్యక్షుడు శ్రీ పి. మాధవరావు ఈ ఉత్సవాన్ని నిర్వహించారు.

శంకరాచార్యులవారి జీవితవిశేషాలను గురించి ఆకాశవాణి కళాకారులు శ్రీవారణాసి రామమూర్తి ఉపన్యసించారు.

ముందుగా విద్యావేదాంతసమితి కార్యదర్శి శ్రీకర్మ సమితి ఆశయాలను వివరించారు. శ్రీమతి పి. విమలమ్మ వందన సమర్పణ చేశారు.

విజయవాడ

విజయవాడలోని శ్రీ దుర్గా విద్యాపీఠ్ తన ఆవిర్భావదినమైన నవ్వేక్ సమాజ్ ఆధ్వర్యంలో ఇటీవల శంకరజయంతి జరిగినది. డాక్టర్ క్రొవ్విడి మార్కండేయప్రకాశరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. పి. ఎల్. నరసింహారావు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ శేషభూషణ్. పద్యకృతులు ప్రసంగితవారు. శ్రీ పోమయాజులు వందన సమర్పణచేశారు.

సిండికేట్ సభ్యులందరినీ ఛాన్సలర్ నియమించే పద్ధతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విశాఖపట్నం, మే 10

సిండికేట్ సభ్యులందరికీ ఛాన్సలర్ నియమించే పద్ధతిని మళ్ళీప్రవేశపెడుతూ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల చట్టాన్ని త్వరలో సవరించవచ్చు. ప్రస్తుతమున్న పద్ధతి ప్రకారం ముగ్గురు సభ్యులను మాత్రమే ఛాన్సలర్ నియమిస్తున్నారు. మిగతావారందరినీ ఎన్నిక జరుగుతున్నది. ఎన్నికపద్ధతివలన షెడ్యూల్డు కులాలకు, అల్పసంఖ్యాకవర్గాలకు, మహిళలకు తగు ప్రాతినిధ్యం లభించడంలేదని నియామకంపద్ధతివల్ల ఈ లోపాన్ని సరిదిద్దవచ్చని ప్రభుత్వం ఈ అభిప్రాయపడుతున్నది. ఈ విషయాలు విన్న ఇక్కడి విశ్వవిద్యాలయ వర్గాల నుండి తెలియవచ్చినది.

"సర్వేల్" శాఖ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, మే 10

క్రమశిక్షణ, నిర్విరామకృషి, కార్యదీక్ష ఏ రంగంలోనైనా విజయానికి సోపానాలని ఆంధ్రభూమి మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. నంజగోపాల్ అభివర్ణించారు.

స్థానిక అజంతాటాకీస్ సమీపాన "సర్వేల్" శాఖను నేను ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

సర్వేల్ సంస్థవ్యవస్థాపకుడుమేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. టి. రంగరాజన్‌లో ఆ లక్షణాలన్ని కనిపిస్తాయని ఆయన అన్నారు.

పూర్తిగా వాణిజ్య పరిధిలోనే ఆలోచించకుండా సేవాదృక్పథంతో పనిచేసే సంస్థలు శీఘ్రంగా అభివృద్ధిని సాధిస్తాయనడానికి 'సర్వేల్' వక్కటి నిదర్శనమని శ్రీ నంజగోపాల్ పేర్కొన్నారు. ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానం కావాలని ఆయన తన ఆకాంక్షను వెలిబుచ్చారు.

ప్రముఖ వాణిజ్య చిత్రకారుడు శ్రీ ఎన్.పి. విఠలరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

1973లో శ్రీ నందగోపాల్ ఈ సంస్థకు ప్రారంభోత్సవం చేశారని. నాటినుండి సంస్థకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ నందగోపాల్‌వంటి శ్రేయోభిలాషుల అభిమానులవల్ల తమ సంస్థ అతి కాలంలోనే ఎంతో పురోగతిని సాధించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. టి. రంగరాజన్ అన్నారు.

వస్తువుల క్రయవిక్రయంలో సికింద్రాబాద్ ప్రజల అవసరాలను తీర్చడానికై నేడు తమశాఖను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.

సంస్థ డైరెక్టర్ శ్రీ బాలకృష్ణ పిళ్ళై వందన సమర్పణ చేసారు.

అనకాపలి ఉన్నత ప్రాథమిక పాఠశాల వజ్రోత్సవం

అనకాపల్లి, మే 10

అనకాపల్లిలోని పెదిరాజువీధి, ఉన్నత ప్రాథమిక పాఠశాల వజ్రోత్సవాలు ఇటీవల రెండురోజులపాటు జరిగాయి. ఉదయం విద్యార్థులు ప్రభాతఫేరి జరిపారు రెండవరోజు సాయంత్రం జరిగిన బహిరంగసభకు శ్రీమతి కె పద్మావిత్రమ్మ ముఖ్య అతిథిగా వచ్చారు. శ్రీ కాజీకొండ నూకయ్య శ్రేష్ఠి అధ్యక్షత వహించారు. శ్రీ కొణతాల సూకరాజు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. కె. సత్యనారాయణ కూడా సభలో ఉపన్యసించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం శ్రీ కె. నారాయణరావు వందన సమర్పణ చేశారు.



పిండికేట్ బ్యాంకు వజ్రకుల వారం

మణిపాల్, మే 10

పిండికేట్ బ్యాంకు ఈ నెల 17నుండి 24 వరకు "వజ్రకుల వారం" జరుపుతున్నది. ఈ వారంలో అక్కౌంట్లుతెరిచే వజ్రకులకు బహుమతులు వంటి పెట్టడానికి లక్కీడిప్‌కూడా ఏర్పాటు చేశారు.

పిండికేట్‌బ్యాంకు ఇప్పటికి 76 వేల ఖాతాదారులకు 23కోట్లు రుణాలుమంజూరు చేసింది.

పందికొక్కుల నిర్మూలనలో విద్యార్థులకు శిక్షణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

పొలాలలో, గిడ్డంగులలో ఆహార దాన్యాలను నష్టపరిచడమే కాకుండా, జంతువులకు మానవులకు రోగాలను కలుగజేసే పందికొక్కులు, ఎలుకలను నిర్మూలించే విషయమై ఆస్ట్రేలియా యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన 110 మంది జాతీయ సేవాపథకంవిద్యార్థులకు ఇక్కడ రెండు రోజులపాటు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం, కేంద్ర మొక్కల సంరక్షక శిక్షణాసంస్థ సంయుక్తంగా నిర్వహించాయి. సదరంలో ఇటి శిక్షణా కార్యక్రమం చేపట్టడం ఇదే తొలిసారి.

వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ డాక్టర్ వి. కృష్ణారావు నిన్న ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

జూన్ 26 నుండి రాష్ట్రపతి ఇరాన్ పర్యటన

న్యూఢిల్లీ, మే 10 (ఎమాబార్)

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ జూన్ 28వ తేదీ నుండి ఐదు రోజులపాటు ఇరాన్‌లో పర్యటిస్తారు. ఇరాన్ షాబాలా కాలం క్రితం పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకుని శ్రీ ఫక్రుద్దీన్ ఈ పర్యటన జరుపుతున్నారు.

ఆయన వెంట ఆయన సతీమణి బేగం అబిదాఅహ్మద్ కూడా ఇరాన్ వెళ్ళారని అధికారులు ఒక ప్రకటనలో చెప్పారు.

పూర్తియౌవనం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. నరములు బలహీనతను వెంటనే ప్రత్యేక గాంచిన డా. రాజా ఎంపికను సంప్రదించి కోత లేకుండా ఆరోగ్యాన్ని పొందండి. అర్జంటు కేసుల సమయంలో 12 గంటల సమయం బాటమ్ వేళలు ఉ॥ 9-00 నుండి రా॥ 9-30

రాజా డిస్పెన్సరీ

స్టేషన్‌రోడ్, కాచిగూడ, ప్రభాత్ టాకీస్‌వద్ద హైదరాబాద్-27 ఫోన్ : 52519

రోడ్ పరీక్షలవల్ల ఋజువు అయినది—అధిక మైలేజి నిచ్చేది ట్రక్ టైరని. డన్‌లప్ ప్లస్ బార్ ప్రతి రోడ్ పరిస్థితులందూ మరియు వాతావరణంలోనైనాసరే—అంటే ఎత్తైన కొండదారులమీద గతుకు గతుకుల రోడ్డుమీద, బొబ్బలెక్కే వేసవి వేడిరుందు మరియు వానాకాలపు జారుడు రోడ్ స్థితులందు పరీక్షలకు తట్టుకొన్నది. ఆ ప్లస్ బార్ రోడ్ పరీక్షలవల్ల ఋజువైన అధిక మైలేజి నిచ్చేది ఈ నాటి నైలాన్ ట్రక్ టైరే.

అధిక మైన భారములకై అడపవు బంతతనంతం నైలాన్ కేసింగ్. డన్‌లప్ ప్లస్ బార్ లోపలమంచి బలిష్టమైనది. దాని అడపవు బంతతనం కల నైలాన్ కేసింగ్ అతి గట్టి పునాది నిచ్చి అధిక భారములను మోస్తూ బాగా బాగా కిలోమీటర్లు పోవునట్లు చేస్తుంది

ఒక క్రొత్త బంతైన పోల్డర్‌తో

ఒక క్రొత్త బంతైన పోల్డర్‌తో ఇప్పుడు ప్లస్ బార్ కోతలు మరియు దెబ్బతినడం నాటి నుండి కాపాడెడి అత్యధిక నమ్మకాన్నిచ్చును.

ఆ అతి లాభదాయకమైన టైర్

ఉన్నత రిట్రెడ బిలిటితో ఆ ప్లస్ బార్ ప్రతి రూపాయికి బాగా ఉన్న—కిలోమీటర్ల నిచ్చును.

డన్‌లప్ ప్లస్ బార్

మంచివాటినే కొనండి, డన్‌లప్ టైర్లను కొనండి

OTC-1/76 TCI

విజయ్ మీ కోసమే!

అసాధారణమైన అభిరుచులుగల వారిని కూడ సంతృప్తి పరచగల సిగరెట్ బ్లెండులోను దుచిలోన్న జయించింది విజయ్ మీది. ఎల్లప్పుడూ మీదే విజయం

విజయ్

స్పెషల్ సిగరెట్లు

విజయ సాధనకై పైయ చేయ జరిపిన



CMVS-141-194 TL

విఎస్‌టి తయారీ

చట్టబద్ధమైన హెచ్చరిక

సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం

STATUTORY WARNING:

CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

టూరిజం అభివృద్ధికి మరి 79 హోటళ్ళ నిర్మాణం

కేంద్రమంత్రి సురేంద్రపాల్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

దేశంలో టూరిజం అభివృద్ధికి ఇంత కురకు జాతీయ విధానాన్ని రూపొందించడం జరగలేదని, అయితే టూరిజం మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న అదేశకన్యూహాల పలితంగా దేశంలోని టూరిజం ఆదాయంలో 11 శాతం మేరకు అభివృద్ధి సాధించడం జరిగిందని కేంద్ర టూరిజం, పౌరవిమానయానశాఖ సహాయమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

టూరిజం, పౌర విమానయాన శాఖల పద్దులపై చర్చ జరుగుతున్నసందర్భంగా ఆయన నేడు లోక్‌సభలో ప్రసంగిస్తూ పైవివరాలు చెప్పారు.

గత సంవత్సరం ఇండియా సందర్శించడానికి వచ్చిన సుమారు 5లక్షల మంది విదేశీ టూరిస్టుల ద్వారా 104 కోట్ల మేరకు విదేశ మారకద్రవ్యం లభ్యమైందనీ ఇది ఆ క్రితం సంవత్సరంలో టూరిజం ఆదాయంకన్న 10శాతంహెచ్చని అయన చెప్పారు. ఈ ప్రణాళిక ముగిసేనాటికి టూరిస్టుల సంఖ్య 8లక్షల మేరకు పెరిగేసూచనలున్నాయని ఆయన అన్నారు.

త్రివేణి సంగమ ప్రదేశాల్లోని ప్రసుతం దేశంలోని హోటళ్ళలోఉన్న 15 872 గదులకు తోడుగా మరో 11 వేల గదులను వచ్చేమూడేళ్ళలో నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

న్యూఢిల్లీలో 79 హోటళ్ల నిర్మాణానికి తమ మంత్రిత్వశాఖ అనుమతి ఇచ్చిందని ఈ హోటళ్ల నిర్మాణం పూర్తి అయితే విదేశీ టూరిస్టులకు సౌకర్యం కలిగించే 7200 గదులు అదనంగా ఏర్పడ్డాయనీ ఆయన అన్నారు.

భారతీయ టూరిజ అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మరో 2500 గదులు టూరిజం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 1300 గదులు అదనంగా నిర్మించవేయడానికి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ నిర్మించేహోటళ్ళు రెండుంపాలు లేకమూడు స్టార్ల హోటళ్ళు మాత్రమేనని పార్లమెంటు రంగంలో మాత్రం హెచ్చు స్టార్ల హోటళ్ళు నిర్మించడానికి అనుమతిస్తామని ఆయన చెప్పారు.

కేంద్ర టూరిజం, పౌర విమానయాన శాఖామంత్రి శ్రీ రాజబహదూర్ నేడుతమ శాఖబడ్జెట్ పై లోక్‌సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ బ్రిటిష్ కు చెందిన "కంకార్డ్" విమానాన్ని ఇండియా గగన తలంపై ప్రయాణం చేయడానికి ఇండియా అనుమతించక పోవడంలో ఏవో ఎత్తేక కారణాలున్నాయంటూ బ్రిటిష్ ఎత్రికలు విమర్శించడాన్ని ఖండించారు. కంకార్డ్ వంశ్యయారపోర్ "సర్‌పాసిక్" విమానాన్ని మాత్రమే నిర్వహిస్తూ సూపర్ సోనిక్ విమానాన్ని ఇండియా గగనతలంపై నుండి ప్రయాణం చేయించాలని యోచించడం వల్లనే ఇండియా అందుకు అభ్యంతరం చెప్పిందని ఆయన అన్నారు.

ఇదివరలో ఒకసారి కంకార్డ్ విమానం ఇండియా గగన తలంపైగా ప్రయాణం చేసినట్లు నిర్ధారణ కాగా ఇండియా ప్రజలు అందుకు విరసన తెలియజేశారని ఆయన అన్నారు

ఎయిర్ ఇండియా 1975-76లో 5 కోట్ల 10 లక్షలు లాభం సంపాదించిందనీ అలాగే ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ 8 కోట్ల 68 లక్షలు లాభం సంపాదించిందనీ ఆయన చెప్పారు

సి. చంద్రకుమార్‌కు సన్మానం

సికింద్రాబాద్, మే 10

భారత యువజన రిపబ్లికన్ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడుగా నియమితులైన శ్రీ సి. చంద్రశేఖుమార్‌కు నిన్న ఆజేశ్ దేవాలయంలో తెలంగాణా విద్యార్థి యువజన సంఘం, యూత్ అర్బన్ సేవన్ సంయుక్త ఆధ్వర్యంలో సన్మానం జరిగినది. తెలంగాణా విద్యార్థి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ వి. అశోక్ కుమార్ ఈ సభకు అధ్యక్షత వహించారు మాజీ కౌన్సిలర్ శ్రీ ఇ. రాజయ్య శ్రీ ఎస్. అనార్జన్, రాష్ట్ర రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎ.ఎమ్. వేణుశంకరయ్య ప్రభృతులు హాజరైనారు. శ్రీ ఎ.ఆర్. అశోక్‌కుమార్ శ్రీ పి. మోహన్‌రావు ఉపన్యసించారు. శ్రీ జె లక్ష్మీనారాయణ అనే విద్యార్థులలోనికి చెందిన యువకుడు వర్గాంతర వివాహం చేసుకోవడానికి అంగీకరిస్తూ ప్రతిజ్ఞ స్వీకరించారు.

శ్రీ చంద్రశేఖుమార్ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ పరకట్నం నిషేధ ప్రచార కార్యక్రమాలలో పాల్గొనాలని యువకులను కోరారు. వర్గాంతర వివాహం చేసుకొనేవారికి ప్రభుత్వం పూర్తిసహకారాన్ని ఇవ్వాలని కోరారు.

పెట్రోఫిల్స్ సంస్థ డైరెక్టరుగా బి. శ్రీరాములు

హైదరాబాద్, మే 10

హెచ్ పీ ఎమ్ ఆధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములను పెట్రోఫిల్స్ కోఆపరేటివ్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్‌గా పెట్రోలియం మంత్రిత్వశాఖ నియమించింది. పాలిస్టర్, రేయాన్ మున్నగు వస్త్రాలను తయారుచేసే ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహణలో నడుస్తున్నది.

పాక్ ప్రధాని భుట్టో గిల్గిట్ సందర్శన

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంలోని గిల్గిట్‌కు పాకిస్తాన్ ప్రధాని శ్రీ. ఎ. భుట్టో నేడు వచ్చినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఏప్రిల్ ఆఖరివారంలో కొందరుమంత్రి మండలిసభ్యుల్ని తీసుకొని భుట్టో ముజఫరాబాద్‌ను సందర్శించారు.

వెంకట్లలో సెక్స్ మార్కిడి

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ఢిల్లీ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్రజ్ఞులు మొక్కలలోను, పువ్వులలోను సెక్స్‌మార్పిడి పద్ధతిని కనుగొన్నారు. ఈపద్ధతి వలనఅధికపరిమాణంలో ఆర్థికంగా ఇత్తనాలు ఉత్పత్తిసాధించవచ్చునని వారు అభిప్రాయపడ్డారు. ఈ సెక్స్‌మార్పిడి పద్ధతివలన సూటికి నూరుశాతం పువ్వుల పరిపక్వీకరణను సాధించవచ్చునని వారు తెలిపారు.

జీడి, మల్బరీ, బొప్పాయి, కొబ్బరి మామిడిమొక్కలలో ఈపద్ధతిని ప్రవేశపెట్టడానికి పరిశోధనలు జరుగుతున్నాయి.

వృక్షశాస్త్ర విభాగం ప్రధాన రాచార్యుడు శ్రీ హెచ్ వై. మోహన్ రావు ఆయన సహచరులు 'కినారిక్' అనే ఒక జాతి మొక్కలపై ఈ పరిశోధనలు జరిపారు.

నగరంలో గుజరాతీ ప్రగతిసమాజ్ ఉన్నత పాఠశాల భవనంలో కొత్త హాలునకు తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం.

ఆర్థిక పథకానికి సిద్ధతుగా యువజన సమాఖ్య ఉద్యమం

(ఆంధ్రప్రభా ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20సూత్రాల ఆర్థికకార్యక్రమాన్ని శీఘ్రగతిన అమలుజరపడానికై అఖిల భారత విద్యార్థి సమాఖ్య, అఖిల భారత యువజనసమాఖ్య జాతీయస్థాయిలో సంయుక్తంగా ఉద్యమాన్ని నడుపుతాయి.

పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి. కె. చంద్రప్పన్ నేడిక్కడ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయం ప్రకటించారు.

ఈఉద్యమంలోభాగంగా పాదయాత్రలు సభలు, సమావేశాలు ఏర్పాటుచేసి ఇరవై సూత్రాల ఆర్థికకార్యక్రమ ప్రాముఖ్యాన్ని వివరిస్తామనీ, ఈ కార్యక్రమం సంపూర్ణ ప్రయోజనం పొందించేట్టుగా ప్రజలలో చైతన్యం కలిగించడం ఈ ఉద్యమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

సోషలిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, సామాజ్య వాద శక్తులను ప్రతిఘటించడం, పార్లమెంటు ఆధిక్యతను కాపాడే పద్ధతుల్లో రాజ్యాంగాన్ని సవరించడం, యువకుల హక్కులను కాపాడడం, నిమ్నజాతులు, అట్టడుగువర్గాల వారికి మద్దతునీయడం, 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు జరపడంవంటి లక్ష్యాలు సాధనకై యువకుల సంఘటిత ఉద్యమం అవసరమనీ, ఈ విషయంలో యువజన కాంగ్రెస్ సహకారాన్ని ఆర్థిస్తున్నామనీ శ్రీ చంద్రప్పన్ చెప్పారు.

జయప్రకాశ్ ఉద్యమాన్ని ఎదుర్కొన్న యువశక్తి మద్దతు తమకు లభించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యాన్ని పరిహరించడానికై సామ్రాజ్యవాదశక్తులు ప్రపంచవ్యాప్తంగా కుట్రలు పన్నుతున్నాయి. చిలీ, బంగ్లాదేశ్ పరిణామాలు మనకు ఈ శక్తుల దృష్టిని హెచ్చరిస్తున్నది. మన దేశంలో కూడా అరాజకపరిస్థితిని సృష్టించిహింసాకాండను ప్రజ్వలింపచేసి ప్రజాస్వామ్యానికి ఎసరు పెట్టాలనియారాటం. కాబట్టి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సాహసోపేతంగా అత్యవసరపరిస్థితిని ప్రకటించి తుగ్లకులకు ప్రజలమధ్యనుంచేయడమేకాకుండా దేశాన్ని ఒక మహాపతనంనుండి కాపాడారు.

రాజకీయాలకు అతీతంగా దూరంగా వ్యవహరించాలన్న విజ్ఞానంతప్పనిసరి ప్రధాన సమస్యలపైమంచి యువకులందృష్టిని ఇతర అంశాలపై మళ్ళించడానికే తుచాదం ఉపయోగపడుతుందనీ యువకులదృష్టిని ఇతర విషయాలదిక్కు మళ్ళించకుండా సామ్రాజ్యవాదశక్తుల ప్రతిపాదనోద్యమంలోవారి శక్తిని వినియోగ పరచుకోవాలని ఆయన అన్నారు.

ఆర్థిక కార్యక్రమానికి సిద్ధతుగా వచ్చే సెప్టెంబర్ మాసంలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన ఢిల్లీలో జాతీయ స్థాయి సదస్సు ఊరేగింపు జరుగుతుంది.

ఈ సంవత్సరం ఉత్తరార్థంలో విరతరాహిత్యాన్ని నిర్మూలనపై హైదరాబాద్‌లో అఖిలభారత సదస్సు జరుగుతుంది. చిరీ కమ్యూనిస్టు ఉద్యమానికి మద్దతుగా వచ్చే నెల దేశవ్యాప్తంగా సంతకాల వారోత్సవాలు జరుగుతాయి. చిలీ యువ కమ్యూనిస్టు లీగ్ ప్రధాన కార్యదర్శి కుమారి గాడిస్‌మారిన్ జూన్ 15న హైదరాబాద్ విస్తారు. 16న విజయవాడలో సంక్షేమపథకాలపై ప్రసంగిస్తారు. ప్రపంచ ప్రజాస్వామ్య యువకుల సమాఖ్య, అంతర్జాతీయవిద్యార్థి సంఘం, రిపబ్లిక్ ఆఫ్ శ్రీలంక, నేపాల్ తదితర దేశాల ప్రతినిధులు విజయవాడ ఉత్సవాలకు హాజరవుతారని శ్రీ చంద్రప్పన్ చెప్పారు.

మంచుల పాపుపై తనిఖీ

మచిలీపట్టణం, మే 10 (సమాచార్)

లైసెన్సులేకుండా మందులు అమ్ముతున్నారన్న నేరంపై విజయవాడలోని ఒక మందుల షాపుపై కృష్ణాజిల్లా (తూర్పు) డ్రగ్స్ ఇనస్పెక్టర్ శ్రీ ఎస్. అప్పారావు దాడిజరిపి విలువైన పదార్థాలను స్వాధీనపరచుకొన్నారు. గుడివాడలో ఒక మందుల షాపుపై దాడిజరిపి మందులు స్వాధీనపరచుకొన్నారు.

నగరవార్తలు

పేదలకు ఉచిత న్యాయం సహాయం

హైదరాబాద్, మే 10

పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నిర్ణయించింది. రాష్ట్రయువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు, యువ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వీరభద్రరావు నేడిక్కడ సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నారు. యువజన కాంగ్రెసు సేవా రంగ చేసేవారికి ఉచితంగా న్యాయసహాయం అందించడానికి యువ న్యాయవాదులసంఘం అంగీకరించింది. ఈనెల 20వ తేదీనుండి 'న్యాయవాదుల వారం' జరపడానికి ఈ సందర్భంలో నగరంలో వాడవాడలా తిరిగి పౌరుల హక్కుల గురించి. వివరవట్టాల గురించి పురప్రజలకు తెలియజేయడానికి నిర్ణయించారు. యువ న్యాయవాదుల సంఘం కార్యాధ్యక్ష పదవులకు శ్రీయుతులు తిరుపతి వెన్నిందర్ ఈసమావేశంలో పాల్గొన్నారు.

పాతనగర యువజన సంఘం

హైదరాబాద్ పాతనగరం యువజన సంఘం ఇటీవల శ్రీ అస్గర్ మహమ్మద్ ఖాన్ అధ్యక్షతన సమావేశమై కార్యవర్గం ఎన్నికలు జరిపింది అధ్యక్షుడు శ్రీ అస్గర్ మహమ్మద్ ఖాన్ ఉపాధ్యక్షులు శ్రీ రవి యుగ్రీన్, శ్రీమతి తులసీదేవి శ్రీ ఎదాక్ అన్వర్, శ్రీ టి. ఎస్ జి. రజాక్, శ్రీ రజా ఆలీ ఇన్వర్ ప్రధాన కార్యదర్శి శ్రీ యూసుఫ్ జాకీ, సంయుక్త కార్యదర్శులు శ్రీ మహమ్మద్ యూసుఫ్‌ఖాన్ శ్రీ సికిందర్ ఆలి శ్రీ శంకరరావు కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీ పి హెచ్. విజయానందరావు, శ్రీ ఎ. జగన్‌దాసు, శ్రీ మునారుద్దీన్ శ్రీ జాకా నసీముద్దీన్ శ్రీ మోహనాచార్య. సహాయ కార్యదర్శులు శ్రీ రామకృష్ణ, శ్రీ హుస్సేన్ ఖాన్, శ్రీమతి శకుంతల కోశాధికారి శ్రీ ముజావర్ ఆలీ ఎన్నికైనారు.

విజయకృష్ణ సాంస్కృతిక సంఘం

అశోక్‌నగర్‌లోని విజయకృష్ణ సాంస్కృతిక సంఘం నూతన కార్యవర్గానికి ఈ కింద్రివారు ఎన్నికైనారు.

శ్రీ ఎ. వి. బి. హెచ్. అప్పారావు అధ్యక్షుడు, శ్రీ వి. యస్. ఆర్. మూర్తి ఉపాధ్యక్షుడు, శ్రీ ఆర్.వి. రాజు ప్రధాన కార్యదర్శి, శ్రీ వి. పార్థసారథి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కె. మూర్తి కోశాధికారి.

శంకర జయంతి

కళాపగిరికి సమీపంలో ఉన్న కొత్త పేట శ్రీకాళేశ్వర కళల మందిరి ఆధ్వర్యంలో ఇటీవల శంకర జయంతి ఉత్సవం జరిగినది. శ్రీ యాదగిరి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ నిమ్మల అప్పన్న గౌడ్ "శంకర జయంతి" పై ఉపన్యసించారు. శ్రీ రంగాదాసు "పార్వతీ కల్యాణం" అనే హరికథా కాలక్షేపం చేశారు.

ప్రేమాహరిహరన్ శ్రావ్యగానం

హైదరాబాద్, మే 10

శ్రీ శ్యామాయగానసభ ఆధ్వర్యంలో నగర కేంద్రగ్రంథాలయంలో ఆదివారం నాడు జరిగిన సంగీతకచేరిలో త్యాగరాజ కృతులను దీక్షితార్ కృతులను శ్రీమతి ప్రేమాహరిహరన్ శ్రావ్యంగా గానం చేశారు. గానమూర్తి, వాద్యపతి శంకరనారాయణలు సంప్రదాయబద్ధంగా అలరించి స్వరప్రస్తారంచేశారు. గాన పటిత నిష్ణతగల ఉన్న ఇంకొంత పరిపక్వత రావాలి. అప్పటికి కచేరీ ఇంచుమించు రక్తికట్టి ఏం లేకుండా నడిచింది.

"అకయలింగవిభో" అనే కృతిలో నెరవుచేసిన చరణభాగం అంతఆమోదనీయం కాదు స్వరాలుమాత్రంబాగానే ఉన్నాయి.

శ్రీ తంపెళ్ళ సూర్యనారాయణ వయోలిన్ వాద్యం కచేరి రక్తికి దోహదం చేసింది. వాద్యపతి శంకరారాధనరాగాలు తక్కువగా వాయించారు. మాస్టర్ సుందరీ మృదంగం అనుసరణ ముందుమాటతో కూడి మృదువుగా సాగింది. శ్రీ వి.యల్. నరసింహం తబలా వాయించారు.

రైల్వే వాటకపోటీలు

దక్షిణమధ్యరైల్వే ఆంధ్ర లలిత కళా సమితి ఆధ్వర్యంలో రెండురోజులపాటు రవీంద్ర భారతిలో జరిగిన వాటికపోటీలు ఆదివారం బహుమతి ప్రదానకార్యక్రమంతో జయప్రదంగా ముగిసాయి.

అత్యుత్తమ ప్రదర్శనగా ప్రథమబహుమతి "తిక్కన" అనేవాటికకు. ద్వితీయ బహుమతి "నాకూ శాంతికావాలి" అనే నాటికకు లభించాయి. అత్యుత్తమ రచయితగా శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌కు బహుమతి లభించింది.

అత్యుత్తమ నటుడుగా శ్రీ డి. రామ్ గోపాల్. నటిగా శ్రీమతి శకుంతల బహుమతులు గెల్చుకున్నారు. శ్రీఆచారేంద్రకు ఉత్తమ దర్శకుని బహుమతి ప్రకటించారు. ఇంకా ఉత్తమ విలన్‌గాకూడా ఆచారేంద్ర బహుమతిని గెలుపొందారు. ఇతర బహుమతి గ్రహీతలు. శ్రీ బి. కె. రావు (హాస్యనటుడు) కె. గణపతిరావు. కె. ఉదయకుమార్ (కన్సోలేషన్ బహుమతులు).

ఈ పోటీలలో మొత్తం ఏడు నాటికలు ప్రదర్శించారు. విలాసపూర్ నుండివర్సి "నాలుగు స్తంభాలాట" ప్రదర్శించిన బృందం మినహా. మిగతా బృందాలన్నీ హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాల నుండి వచ్చినవే.

ఈ ఉత్సవాల సందర్భంగా ప్రముఖ కవి కీ.శ్రీ."బంధాల పాపయ్యశాస్త్రిని సన్మానించారు. ఈకార్యక్రమాలకు కళా సంఘానికు సెంట్రల్ కమ్యూనికేషన్స్ మేనేజర్ శ్రీ పి. కామేశ్వరరావు తోడ్పడ్డారు.

భరణి

కరీంనగర్ పద్ధతిలో ప్రతి రాష్ట్రంలో ఒకజిల్లా అభివృద్ధి

వైజ్ఞానిక పరిశోధనా మండలి నిర్ణయం

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ప్రతి రాష్ట్రంలో ఒక్కొక్క జిల్లాను ఎంపికచేసుకుని, ఆర్థికాభివృద్ధికి కృషి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎట్లా వినియోగించాలో అమలుపరిచి చూపడానికి వైజ్ఞానిక, సాంకేతిక పరిశోధనా మండలి నిర్ణయించింది.

ఇందుకు కేంద్రప్రభుత్వం తొలివిడతగా 15కోట్ల రూపాయలు మంజూరుచేసింది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ జిల్లాలో ఇట్టి కృషిసాగుతున్నది. జాతీయ స్థాయిలోని వివిధప్రయోగశాలలకుచెందిన శాస్త్రజ్ఞులు ఆజిల్లాను అభివృద్ధిపరచడానికి కృషిచేస్తున్నారు

ఇక్కడి గత రెండురోజులుగా జరిగి నేడు ముగిసిన యువ పారిశ్రామికులు, వైజ్ఞానిక, ఆర్థికసంస్థల ప్రతినిధులసమావేశంలో మాట్లాడుతూ పరిశోధనామండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి.వాయుదేవ్మ ఈవివరాలు తెలియజేశారు.

ఈసమావేశాన్ని జాతీయ పరిశోధనాభివృద్ధిసంస్థ ఏర్పాటు చేసింది.

నిజామాబాద్‌లో రామానుజజయంతి

నిజామాబాద్, మే 10

నిజామాబాద్‌లోని ఎక్కంగుడిలోస్థానిక వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భద్రామానుజ జయంతి జరిగినది. ఉదయం శ్రీ వెంకటేశ్వరస్వామివారికి అభిషేకం. శ్రీ రామానుజాచార్యుల విగ్రహానికి తిరుమంజనం అర్చనలు జరిగాయి. శ్రీగోవర్ధనం శ్రీనివాసాచార్యులు శ్రీ వేదుల్రాల రత్నమాచార్యులు శ్రీ కందాడై లక్ష్మీనరసింహాచార్యులు శ్రీ కరిగనూరి వెంకటాచార్యులు శ్రీ నమలికొండకృష్ణమాచార్యులు డాక్టర్ ఎం. వి. నరసింహాచార్యులు పంచోపనిషత్తులు, ద్రావిడవేద పారాయణం చేశారు. సంఘ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహాచార్యులు కార్యదర్శి శ్రీ ఎస్. రత్నమాచార్యులు, శ్రీ కె. నారాయణాచార్యులు మంత్రి పుష్పగత నియమనిష్ఠపాటి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సేనాపతి రాఘవాచార్యులు శ్రీ నమలికొండ మురళీధరాచార్యులు శ్రీ ఎం. బాబూరావు శ్రీ రామానుజ చరిత్ర బుర్రకథ చెప్పారు.

సైన్ బోర్డులపై ఉర్దూ వాడకం

ప్రభుత్వశాఖలకు ఆదేశం

హైదరాబాద్, మే 10 (సమాచార్)

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కోర్టులలోగల సైన్ బోర్డులపై తెలుగుతో పాటు ఉర్దూనుకూడా వాడవలసినదిగా రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వశాఖలన్నింటికి ఉత్తర్వులను జారీచేసింది.

అంజుమన్ తరక్కి ఉర్దూ సమాజ్ చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీచేసినవని సమాజ్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ శ్రీనివాస లాహోటి నేడిక్కడ చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు శ్రీ లాహోటి కృతజ్ఞతలు తెలిపారు.

మంథెన సమితి బెగుళూరులో అగ్ని ప్రమాదం

26 హరిజన గృహాలు దగ్ధం

మంథని, మే 10

పుంథని తాలూకా మహాదేవపురం సమితిలోని బెగుళూరు గ్రామంలో గత ఒకటవ తేదీన అగ్నిప్రమాదం జరిగిన దరవై ఆరు హరిజన గృహములు తగులబడిపోయాయి. ఈ ప్రమాదం జరిగే సమయంలో మనుషులెవ్వరు ఇండ్లవద్ద లేరు. అదేరోజున బొగ్గులబాగు ప్రాథమిక ఆరంభస్థాపన చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు దర్శనం వచ్చిన సందర్భంగా ఆయనకు స్వాగతం చెప్పడానికి, ఆయనమండి ఇండ్లస్థలాల పట్టా సర్టిఫికేట్లు తెచ్చుకోవడానికి వెళ్లారు.

ఈ ప్రమాదం తెలియగానే బ్లాక్ డెవెలప్‌మెంటు అధికారి శ్రీ ఎ. రాయుడు రెడ్డి, విద్యావిస్తరణాధికారి శ్రీ ఆర్. కృష్ణయ్య వ్యవసాయశాఖ సహాయ అధికారి శ్రీ ఎం. వి. కృష్ణయ్య గ్రామాభివృద్ధి అధికారి శ్రీ నరసయ్య వర్తకులు పాటాపాటిన వెళ్ళి వారికి తక్షణ సహాయం కొరకు ఎనిమిది క్వింటాళ్ల దాన్యం 130 రూపాయలు సేకరించివంద పెట్టారు. ఇండ్లు కాలిపోయిన హరిజనులకు ఆర్థిక సహాయం చేయడానికై సురారం గ్రామంలోని సేవాసమితి యువకులు విరాళాలు ప్రోగుచేశారు. తక్షిణ సహాయంక్రింద అగ్నిబాధిత కుటుంబాల వారికి మంథని తహసిల్దార్ శ్రీ రామచంద్రమూర్తి వంద రూపాయల చొప్పున పంచిపెట్టారు.

రొయ్యలఎగుమతి నిషేధించడానికి షిండే విముఖత

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

రొయ్యల ఎగుమతిని నిషేధించే ఎవ కక్తిలేదని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి షిండే నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు.

రొయ్యల ఎగుమతిద్వారా సమృద్ధిగా విదేశమారక ద్రవ్యం లభిస్తున్నది కాబట్టి రొయ్యలు ఎగుమతిచేసే పాటి బయుల మరోకటం చేయడం తగదని మంత్రివర్గ సమావేశంలో సభ్యులు చేసిన సూచనను ఆయన గ్రహించినట్లు తెలిపారు.

క్రీడాభూమి

నగరంలో 16న థాయ్ మహిళల ఫుట్‌బాల్ టెస్ట్

హైదరాబాద్, మే 10 (సమాచార్)

ప్రస్తుతం మనదేశంలో నర్మటిస్తున్న థాయ్‌లాండ్ మహిళల ఫుట్‌బాల్‌జట్టుకు, భారతీయ మహిళల జట్టుకు మూడవటెస్టు పోటీ ఈ నెల 16వ తేదీన ఇక్కడ లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ మొహమ్మద్ అహమద్ తెలియజేశారు.

ఈ పోటీని రాష్ట్ర మహిళల ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వహిస్తుంది.

* * *

పుణే మహిళలకు జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్

పింగ్లీ (మహారాష్ట్ర), మే 10 (సమాచార్)

గతరాత్రి ఇక్కడ ముగిసిన అఖిల భారత కబడ్డీ టోర్నమెంట్ పురుషుల విభాగంలో ఢిల్లీ తంబతపాలాజా జట్టు ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నది.

పుణెకు చెందిన రాజాప్రతాప్ జట్టుకు మహిళా ఛాంపియన్‌షిప్ లభించింది.

* * *

జాతీయ జూనియర్ హాకీకి నగర జట్టు

పుణే, మే 10 (సమాచార్)

ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు బెల్గాంలో జరిగే జాతీయ హాకీ జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనేజట్టుకు నేడిక్కడ చేసిన ట్రయల్లో హైదరాబాద్ జట్టు 'బి' విభాగంలో చేరింది.

మొత్తం 21 జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి.

మంత్రుల పర్యటన

కార్మిక శాఖామంత్రి

కార్మిక శాఖామంత్రి శ్రీటి. అంజయ్య 11వ తేదీన హైదరాబాదు నుండి బయలుదేరి వికారాబాదు వెళతారు. తరువాత ఆయన ఎన్నూరువెళ్ళి ఎస్టేట్ రోడ్డుకు ప్రారంభోత్సవం. హరిజనకాలనీకి శంకుస్థాపన, సామాజిక గృహానికి ప్రారంభోత్సవం, ప్రేమకుమార్ స్మారకగ్రంథాలయానికి ప్రారంభోత్సవం, యువకులు వ్యసనసేవా కార్యక్రమం క్రింద వేసిన నేతాజీ రోడ్డుకు ప్రారంభోత్సవం, పేదలకు పట్టాలు ప్రారంభోత్సవం చేస్తారు. అదేరోజు ఆయన హైదరాబాదుకుతిరిగివస్తారు

* * *

దేవాదాయ శాఖామంత్రి

దేవాదాయ శాఖామంత్రి శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు హైదరాబాదునుండి బయలుదేరి 14న ఆలంపూరం వెడతారు. తరువాత కల్యాణ మండపానికి శంకుస్థాపనచేసి, జోగులాంబలో బహిరంగసభ సిద్ధపరిచి ప్రసంగిస్తారు. ఆ రోజు ఆయన హైదరాబాదు తిరిగి వస్తారు.

* * *

మార్కెటింగ్ శాఖామంత్రి

మార్కెటింగ్, గిడ్డంగి సంస్థ శాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ 13వ తేదీన రాజమండ్రికి వెళతారు. మర్నాడు అక్కడి మార్కెట్ కమిటీ కార్యాలయ భవనానికి శంకుస్థాపనచేస్తారు. అక్కడి నుండి అనకాపల్లి వెళతారు. మే 21వ తేదీన పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్టణంలను 22న రాజమండ్రిని సందర్శిస్తారు. 23వ తేదీ ఉదయం తిరిగి రాజధాని చేరుకుంటారు.

* * *

మత్స్యశాఖామంత్రి

మత్స్య శాఖామంత్రులు శ్రీ డి. పుణ్యస్వామి 12న హైదరాబాదు నుండి బయలుదేరి కర్నూలు వెళతారు. అనంతపురోజు వారు అనంతపూర్, బార్సిలోండలను సర్దిపారు. మే 14న తూర్పు మరియు కొలనం ఇన్ స్పెక్షన్, సీనియర్ ఇన్ స్పెక్షన్ అనేదానిలో కంట్రోలర్లతో సర్దుబాటు జరుపుతారు. మరుసటిరోజు వారు తిరుపతికి వెళతారు 16న మంత్రి తిరుమలను, 17 నకడపను సందర్శిస్తారు. 18వ తిరిగి రాజధానికి చేరుకుంటారు.

పబ్లిక్ స్కూళ్లు రద్దుపరచాలని ప్రచారకుల సభ సిఫార్సు

హైదరాబాద్, మే 10 (సమాచార్)

అన్ని విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని, పబ్లిక్ స్కూళ్లనే పంటి మానా పాఠశాలలను రద్దుపరచాలని, ఒక్కటి మూడు రోజులపాటు జరిగిన ముగిసిన సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్యం ప్రచారకుల రాష్ట్రస్థాయి మహాసభ కోరింది.

కులాలు, మతాలపేర్లలో ఉండే విద్యా సంస్థలను రద్దుపరచాలని, అందుకు అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని కూడా ఆ సభలో సూచించారు.

మహాసభం కమిటీ తరపున ఆ విధానాలను శ్రీమతి వసంతా కన్నాభిరాన్ నేడు పత్రికల వారికి విడుదల చేశారు.

నిర్బంధప్రాథమికవిద్యను అచ్చితంగా అమలు పరచాలని, విద్యా రంగంలో సంబంధంగల అధికారులు, సిబ్బంది సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్యాలలో విశ్వాసం గలవారై ఉండాలని ఆ సభలో సిఫారసు చేసారు.

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు చెల్లించే వేతనాలు గౌరవప్రదమైన రీతిలో ఉండాలని వారు గట్టిగా కోరారు.

విద్యార్థులకర, మతవాదులకు వ్యతిరేకంగా పోరాటం సాగించాలని, ముగింపు సభలో ప్రసంగించిన పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సులేఖాజోషి అన్నారు. అయితే మతతత్వంతో పోరాటమంటే మతంతో పోరాటమని అపోహపడరాదని ఆమె హెచ్చరించారు.

ముగింపు సభకు జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

కాలి అయినప్పుడు నా వుదరం...

పూప్-సీ యిస్తుంది పాలు...

ఇందులోవుంది మా అమ్మప్రేమ...

ప్రతి తల్లి ప్రత్యేకంగా నమ్మకముంచే బేబీ ఫీడర్

పూప్-సీ

ఇండియాలో అత్యధికంగా అమ్ముడగుచున్న బేబీ ఫీడర్లు మరియు సిపిల్స్

తయారుచేయువారు

మెస్సర్స్ బాంబే లేటెక్స్ & డిస్పర్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్

జి-5, జి. ఎ.డి. రోడ్, న్యూ. బొంబాయి-400 018

INNOVATION/BLD/T&L/03.

విదేశాలకు బొగ్గు ఎగుమతి

కె. సి. పంత్ వివరణ

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ఈ ఏడాది పశ్చిమ యూరప్‌కు 4 లక్షల టన్నులు జపాన్‌కు 2లక్షల టన్నుల బొగ్గును ఎగుమతి చేయడానికి భారతదేశం పంకల్పిస్తోంది.

కేంద్ర ఇంధన వ్యవహారాలమంత్రి శ్రీ కె. సి. పంత్ నేడిక్కడ ఢిల్లీ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పై విషయం చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు ప్రకటన

1976 జూలై 1వ తేదీనుండి ఒకవంద సంవత్సరము గడువుకు ఎస్. ఓ. ఆర్. సికింద్రాబాదు రైల్వే స్టేషనులో డిపార్ట్‌మెంట్ వారిచే నిర్వహింపబడే కాటరింగ్ యూనిట్టుకు మసాలా పౌడర్‌లను సరఫరా చేయుటకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సికింద్రాబాదు వారిచే సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

2. కాంట్రాక్టు సుమారు విలువ రు. 40,000/-

3. సరఫరాలు మరియు నిబంధనలు గెరాలతోబాటుగా టెండరు ఫారాలను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, రైల్వే విలియం. సరోజినీదేవిరోడ్, సికింద్రాబాదు-500371 కు చెందిన కాటరింగ్ సెక్షన్‌నుండి పెట్టెఒకటికి రు. 5/- లను చెల్లించి 20.5.1976 తేదీ 15.00 గంటల వరకు పొందవచ్చును. ఈపైకం ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు. ఈ పైకాన్ని చీఫ్ క్యాషియర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదుకు హెడ్ "ఇడ్-320" కు చెల్లించి, పదరు రొజ్జం రసీదును జతపర్చి పంపాలి.

4. దరావతు పైకం రు. 1000/- లను రొజ్జంగా చీఫ్ క్యాషియర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదుకు 27.5.1976 తేదీ 12.00 గంటల్లోగా చెల్లించి పొందవచ్చును. మరియు రొజ్జం రసీదును టెండరుతోబాటుగా జతపర్చి పంపాలి.

5. టెండర్లు 27.5.1976 తేదీ 14.00 గంటలవరకు స్వీకరింపబడును. మరియు అదేరోజున 16.00 గంటలకు హాజరయ్యే టెండరర్ల సమక్షంలో తెరవబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సికింద్రాబాదు.

PUB: 58/76-77

తినడంకంటే చెడగొట్టే దెక్కువ

చండీగఢ్, మే 10 (సమాచార్)

ఎలుకలు అవి తినే ఆహారధాన్యాలకన్నా ఇదువదిశాతం మేరకు ఎక్కువగా ధాన్యాన్ని కలుషితం చేస్తాయి. ఇవి ధాన్యంలోపడితే మలం పిటుకలు, మూత్రం, వాటి వెంట్రుకలవల్ల ధాన్యం కలుషితం అవుతుందని పంజాబ్ విశ్వవిద్యాలయం జీవశాస్త్ర విభాగపు డాక్టర్ ఎం ఎల్. నూడ్, డాక్టర్ ఎస్. ఎస్. గురయా తెలిపారు.

"ఎలుకలు, వాటిని అదుపుచేయడం" అనే అంశంపై ఈ ప్రొఫెసర్లు అందచేసిన పత్రంలో ఎలుక సగటున రోజు ఒక్కంటికి 25 నుండి 150 మలవిసర్జనలను వదలుతుంది. 15 నుండి 25 మిల్లిలీటర్ల మూత్రాన్ని విడుదలచేస్తుంది; దానాపు 5 లక్షల రోమాలు దానిఒంటిపై ఉంటాయి. వాటిలో కొన్ని ప్రతిరోజు రాలిపడతాయి. ఒక్కొక్క మలవిసర్జనలో 100 నుండి 200 వరకు రోమాలెనురాలు అంటిఉంటాయని అంచనా.

ఆహారపదార్థాల కల్తీనిరోధక చట్టాన్ని అనుసరించి ఇటీ కాలుష్యానికి కొన్ని పరిమితులున్నాయి ఎలుకలు వందికొక్కుల రోమాలు మలవిసర్జనలతో ఆహారపదార్థాలలో బయటికి మింది ఉండరాదు.

గుణపాఠంలో ఎలుకల్ని గురించి కొన్ని విశేషాలు వెల్లడిచేశారు. అవి రంధ్రాల్ని గుర్తించలేవు; వాని దృష్టికూడా మందంగా ఉంటుంది; వివిధ రకాల నీడల్ని గుర్తిస్తాయి. అత్యుత్తమ శక్తి, స్పర్శ, శ్రవణేంద్రియాలు బాగా అభివృద్ధి చెందిఉంటాయి.

అల్ట్రాసోనిక్ మార్పుల్ని, ధ్వనిని ఎలుకలు ఇష్టపడినట్టుగాలు; పదయాన్నిబట్టి పరుగుతీస్తాయి. ఇరవై మీటర్ల ఎత్తునుండి పడినా అవి మందు కాళ్ళపైనే పడుతాయి.

ఎలుకలు, పందికొక్కులు అన్నిరకాల ఆహార ధాన్యాల్ని తింటాయి. కూరగాయలు పప్పు, చేపలు, మాంసాన్నికూడా తింటాయి. ఇవి సాధారణంగా రాత్రులందు తింటాయి. కాబట్టి తినుబండారాలంచేసే వారికి ప్రీతి. అలే చెత్తా చెదారం కుళ్ళిన ఆహార పదార్థాల్నికూడా అవి తిని ఉండగలుగుతాయి. ఎలుకల్లో అధిక సంతానాభివృద్ధి ఉంటుంది. ఏడాదికి ఒక జత ఎలుకలు 1,210 సంతానాన్ని కంటాయి. వీటి జీవితకాలంకూడా ఎక్కువే. కనీసం ఐదేళ్ళయినా బ్రతుకుతాయి. మనదేశంలో 240 కోట్లమంది 480 కోట్ల ఎలుకలుంటాయని అంచనా.

నాలుగు జిల్లాలలో అగ్ని ప్రమాదాలు: ముగ్గురి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

ఒంగోలు, కడప, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో గతవారం జరిగిన వేరు అగ్నిప్రమాదాలలో ఇద్దరు బాలికలు, ఒక మహిళ సజీవంగా దహనమయ్యారు. సుమారు 250 కుటుంబాల వారు నిర్వాసితులయ్యారు.

ఈ ప్రమాదాల్లో సుమారు 200 పూరిళ్ళు, పశువుల శాలలు, గడ్డివాములు మొదలైనవి తగలబడి పోయినట్లు నేడిక్కడకు చేరిన అధికార వర్తమానం వల్ల తెలిసింది. మొత్తం 2 లక్షల 76 వేల రూపాయల మేరకు ఆస్తి ధ్వంసమైనట్లు అంచనా.

చమురు దీపాలు, మంచుతున్న పొయ్యిలు ఈ ప్రమాదాలకు కారణంగా పేర్కొన్నారు.

ఒంగోలు జిల్లా కొల్లాపల్లిగ్రామంలో మండుతున్న పొయ్యిమండి నిప్పులు చెలరేగి ఒక ఇల్లు అంటుకొని, వెంటనే ఆ పరిసరాల్లో గల 24 ఇళ్ళకు మంటలు వ్యాపించాయి. ఈ దుర్ఘటనలో ఐదు సంవత్సరాల వయస్సు గల బాలిక జీవి పోయింది. 55 వేల రూపాయల ఆస్తి ధ్వంసమైనది. ఇదే జిల్లాలో ఈళ్ళ పాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మరో బాలిక మృతి చెందింది. పాలగుళ్ళు ఇళ్ళు పరకరామ ప్రీతి అయ్యాయి.

కడప జిల్లా చీమల చెరువుపల్లిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. దబ్బామండి కిరసనాయిలు సీసాలో పోస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

గుంటూరు జిల్లా ఇంకిరంపాడులోను, నెల్లూరు జిల్లా కమ్మపాలెంలోను జరిగిన అగ్నిప్రమాదాల్లో 168ఇళ్లు కాలిపోయాయి 2 లక్షలమేరకు ఆస్తినష్టం సంభవించింది

గ్రామస్థాయిలో సాంఘిక, ఆర్థిక సంస్కరణల అమలు

కడపకోటిరెడ్డి విజ్ఞప్తి

కడప, మే 10 (సమాచార్)

విప్లవాత్మకమైన సాంఘిక, ఆర్థిక సంస్కరణలను చేపట్టి వాటిని గ్రామస్థాయిలో అమలు చేయాలని వృద్ధ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర చీఫ్ సెక్రెటరీల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావిస్తూఆయన పై విధంగా చెప్పారు.

భారత జనాభాలో 80శాతం మంది గ్రామాలలో నివసిస్తున్నారు. గనుక జిల్లా అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలను గైకొనాలని చెప్పారు.

ప్రజలందరూ సమైక్యంగా ఉండి, క్రమశిక్షణతో మెలగాలని, కష్టపడి పని చేయాలని శ్రీ కోటిరెడ్డి అన్నారు.

త్వరలో చేనేత మంత్రుల సమావేశం

హైదరాబాదు, మే 10 (సమాచార్)

చేనేత పరిశ్రమ అభివృద్ధికి వ్యవస్థాపరమైన మార్పులను సూచించడాని కై త్వరలో చేనేత శాఖామంత్రుల సమావేశం జరుగుతుందని రాష్ట్ర చేనేత శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులు నేడిక్కడచెప్పారు.

రాష్ట్రపతి జన్మదినం సందర్భంగా గేదు సంపుటి కానుక

హైదరాబాదు, మే 10 (సమాచార్)

మే 13వ తేదీన రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 71 వ జన్మదినోత్సవ సందర్భంగా ఎ.ఐ.సి.సి. సభ్యుడు శ్రీ సయ్యద్ అహమదుల్లా ఖాద్రి ప్రచురించిన పుస్తకాన్ని మన రాష్ట్రపతి అరమన కానుకగా ఇస్తారు.

శ్రీ ఫక్రుద్దీన్‌ను కొనియాడుతూ ప్రచురించిన 71 గేయాలను ఈ పుస్తకంలో పొందపరచారు.

శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, శ్రీమతి గాంధీల నాయకత్వంక్రింద మన దేశం సాధించిన విజయాలు ఈ గేయాలలో ప్రధానాంశాలని శ్రీ ఖాద్రి చెప్పారు.

మే 13వ తేదీన ఢిల్లీలో జరుగనున్న కాన్ఫరెన్సు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్రపతికి బహూకరిస్తారు.

బరోడా కేసులో రైల్వే కార్మిక నాయకునికి కోర్టు నిర్బంధం

పాట్నా, మే 10 (సమాచార్)

పాట్నా రైల్వే జంక్షన్‌లో పార్సెల్ క్లర్క్‌గా పనిచేస్తున్న మహేంద్ర నారాయణ వాజపేయి అనే వ్యక్తిని బరోడా డైనమైట్ కేసు సందర్భంగా చీఫ్ అడీషనల్ మెజిస్ట్రేటు శ్రీ లక్ష్మణ్ నారాయణ్ నేడు కోర్టునిర్బంధానికి పంపారు.

శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నాయకత్వంగల రైల్వే సిబ్బంది సంఘానికి మహేంద్ర నారాయణ ప్రధాన కార్యదర్శి.

డైనమైట్ కేసును దర్యాప్తు చేస్తున్న కేంద్ర నేరపరిశోధక విభాగం అభ్యర్థనను పురస్కరించుకొని మెజిస్ట్రేటు ఈవిధంగా ఉత్తర్వు చేశారు.

లోగడ ఒక బాంబు ప్రేలుడు సంభవించి రైల్వే రక్షకదళం కేసులోను, పాట్నాలోని పీర్‌బహోర్ పోలీసులు సమోదు చేసిన ఇటువంటిదే మరొక కేసులోను ముద్దాయిగా ఉన్న మహేంద్రనారాయణ ప్రస్తుతం జామీనుపై బయట ఉన్నారు.

1974 రైల్వే సమ్మె తర్వాత అయన సర్వీసు నుండి బర్తరఫ్‌అయ్యారు. కాని మానవతా దృష్టితో తిరిగి ఉద్యోగంలోకి తీసుకొన్నారు.

అన్నవరంవద్ద గోదావరి ఎక్స్‌ప్రెస్ ఆగే సౌకర్యం

హైదరాబాద్, మే 10 (సమాచార్)

విజయవాడ-విశాఖపట్నం సెక్షన్‌లోని అన్నవరం స్టేషన్ వద్ద ఈనెల 9 నుండి 14 వరకు గోదావరి ఎక్స్‌ప్రెస్, తూర్పు కోస్టు ఎక్స్‌ప్రెస్ ఆగే ఏర్పాట్లు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటనలో తెలియచేశారు.

అన్నవరంలో సత్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవాలకు హాజరయే యాత్రికుల సౌకర్యార్థమై ఈ సౌకర్యాన్ని కల్పించారు.

అలాగే బాపట్ల నుండి పట్టణాలకు ప్రయాణం చేయదలచే ప్రయాణీకుల సౌకర్యార్థం అట్టి ప్రయాణీకులు ముందుగా స్టేషన్ మాస్టర్‌కు తెలియజేసిన పక్షంలో 3/4 హౌరా - మద్రాస్ మెయిల్స్‌ను బాపట్లవద్ద ఆగేట్లు చేసేందుకు కూడా ఏర్పాట్లు చేసినట్లు రైల్వేశాఖ ఈ ప్రకటనలో తెలియజేశారు.

ఆర్యభట్ట చిత్రంతో 2 రూపాయలనోట్లు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

'ఆర్యభట్ట' చిత్రంగల కొత్త రెండు రూపాయలనోట్లు ఈ ఏడాది జూన్ నుండి చలామణీలోనికి వస్తాయి.

కరెన్సీనోట్ల ముద్రణాలయాలలో ఈ నోట్లను ఆఫ్‌సెట్ ప్రింటింగ్ మిషన్లపై ముద్రిస్తారు. ఈ మిషన్లపై 1975 నుండి కొత్త ఐదు రూపాయల నోట్లను ముద్రిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ 1975-76 వార్షిక నివేదికలో పేర్కొన్నది.

జంటనగరాల్లో బస్సు సౌకర్యాల హెచ్చింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

దిల్‌సుక్‌నగర్ సైదాబాద్ ప్రాంతాల ఉద్యోగులు ఆఫీసుకు వెళ్ళే వేళల్లో సిటీబస్ సౌకర్యాన్ని పెంచడానికి వీలుగా 96, 105, 78 రూట్లలో బస్సుల సంఖ్యను పెంచడమేకాక బస్సుకు బస్సుకు మధ్య కాలవ్యవధిని కూడా తగ్గించినట్లు ఆర్.టి.సి. చైర్మన్ శ్రీ పి. నరసింగరావు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు

ఈ ఏర్పాట్లు ఈనెల 11నుండి అమలులోనికి వస్తాయనికూడా ఆయన చెప్పారు

96 రూట్‌లో ఉమన్స్ కాలేజి నుండి దిల్‌సుక్‌నగర్ వెళ్ళే బస్సులు ప్రస్తుతం 7 మాత్రం ఉన్నాయి. వీటికి తోడుగా మరి 5 బస్సులను కూడా ఈ రూట్‌లో నడుపుతారు. ఇందుకై ప్రస్తుతం దిల్‌సుక్‌నగర్ - సికింద్రాబాద్ ప్రయాణం చేసే 107 రూట్‌లోని నాలుగు బస్సులను ఆఫీసు వేళల్లో దిల్‌సుక్‌నగర్ నుండి ఉమన్స్ కాలేజి వరకు మాత్రమే నడుపుతారు. వీటికి తోడు మరో బస్సుకూడా అదనంగా 96 రూట్‌లో చేరుస్తారు.

ఈ ఏర్పాటువల్ల 96రూట్‌లో బస్సులు ప్రస్తుతం 12నిమిషాలకొక బస్సుచొప్పున మొత్తం 210 ట్రిప్పులుచేస్తుండగా రేపటి నుండి 8 నిమిషాలకొక 254 ట్రిప్పులు చేస్తాయని ఆయన అన్నారు.

సైదాబాద్ కాలనీ-ఉమన్స్ కాలేజిమధ్య 105 రూట్‌లో ప్రస్తుతం 7 బస్సులు నడుస్తుండగా రేపటినుండి 131 రూట్ బస్సుకు ఉమన్స్ కాలేజి వరకు మాత్రమే నడిపే బస్సుకు బస్సుకు మధ్య కాలవ్యవధి 15 నిమిషాలకు బదులు 12 నిమిషాలమాత్రమే ఉండేట్లు 130 ట్రిప్పులకు బదులు 142 ట్రిప్పులు చేసేట్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

అదే రీతిగా 78 రూట్‌లోకూడా మరో బస్సును చేర్చి ప్రస్తుతమున్న 30 నిమిషాల నుండి 20 నిమిషాలకు తగ్గించి ట్రిప్పుల నుండి 60 నుండి 803 పెంచుతారు.

దుస్తుల ఉత్పత్తి ఫ్యాక్టరీ లాకౌట్ తొలగింపు

హైదరాబాదు, మే 10 (సమాచార్)

దుస్తులను ఉత్పత్తిచేసే సహకార సంఘాలసమాఖ్య యాజమాన్యానికి, కార్మికుల యూనియన్‌కు మధ్య ఇటీవల ఒక ఒప్పందం కుదిరింది.

కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఏర్పాటుచేసిన సంయుక్త సమావేశం ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం దుస్తుల తయారీలో ఉపయోగించే కటింగ్ సెక్షన్ శ్లాబును సవరిస్తారు.

దుస్తులను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలను మూసివేస్తూ గతనెల 26 న యాజమాన్యం ప్రకటించింది. ఇప్పుడు వీటిని తిరిగి తెరవడానికికూడా యాజమాన్యం అంగీకరించింది.

సీతారాంబాగ్ జాలర్లకు రుణాలు

హైదరాబాదు, మే 10 (సమాచార్)

సిండికేట్ బ్యాంక్‌కు చెందిన సీతారాంబాగ్ బ్రాంచి, ఆ ప్రాంతంలోని జాలర్లకు మంజూరు చేసిన రుణాలను వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు నెటి సాయంత్రంఇక్కడవంపిణీచేశారు

చేపల చిల్లర వర్తకం సాగించే 35 మంది మహిళలకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున బ్యాంక్ మంజూరు చేసింది.

విధాన సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ సయ్యద్ రహ్మతుల్లా సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, బలహీనవర్గాల సముద్ధరణకు ప్రధాన మంత్రి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

శాసన విధాన సభ సభ్యుడు శ్రీ పై. సత్యనారాయణ స్వాగతం పలికారు.

ప్రాగాటూల్స్ లిమిటెడ్

కూకట్‌పల్లి, హైదరాబాదు - 500037

టెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనులకు క్రింది సంకేతం చేసినవారిచే సీల్డు బిడ్డు రేట్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

పని పేరు	అంచనా విలువ	పూర్తిచేయుటకు గడువు	దరావతు పైకం	టెండరు ఫారం ఖరీదు	ఇచ్చు ఆఖరు తేది	అందిన్లు ఇచ్చు ఆఖరు తేది
1 కూకట్‌పల్లిలో రెట్ ఫౌండ్రీకు షెడ్‌కు ఎలక్ట్రికల్ ఇనస్టలేషన్	రు 1 56,500/-	రు మూడు నెలలు	4,000/-	రు 50/-	21.5.76 రోజున 1700 గంటలు	25.5.76 రోజున 1400 గంటలు

టెండరుఫారాలు మా అర్కిటెక్ట్స్ మెసర్స్ ఆర్. ఎస్ పంటకర్ అండ్ కంపెనీ. 5.4.187/3 & 4 పద్మప్రార్ కర్నూలాప్రైదాన్, ఎం.జి రోడ్, సికింద్రాబాదు.500003 కార్యాలయం నుండి పని చేయు రోజులలో కార్యాలయపు వేళల్లో. పైన తెల్పిన జరీదును రొక్కంగా చెల్లించి (వాపసు ఇవ్వబడదు) వ్రాతపూర్వకమగు అభ్యర్థనను పంపి 17.5.76 తేదీనుండి పొందవచ్చును. గత 12 నెలలలో 5,00000- విలువగల ఇట్టి పనులను పూర్తిచేసిన కంట్రాక్టర్లు మాత్రమే కోట్ చేయువలెను వీరు గత అయిదుసంవత్సరాలలో తాము అమలు పర్చిన పనులు, మరియు ఇనకమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను టెండరుతో అందజేసే సమయంలో అందజేయాలి.

ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు హక్కు మెసర్స్ ప్రాగాటూల్స్ లిమిటెడ్‌కు గలదు.

సం/- టి. ఎస్. అనంతనారాయణ్

(కమర్షియల్ మేనేజర్)

అన్నయ్య అంటాడు- సాతే మాల్టెక్స్ చాలా రుచిగలవి అని వాటిలో మాల్ట్ ఉందిగనుక!



రుచిగా ఉండే పసందైన మాల్టెక్స్ బిస్కట్లు తిన్నానికి తీపిక. ఎన్ని తిన్నా ఇంకా మరీ మరీ తినాలని పిస్తాయి. వాటిలో మాల్ట్‌వలన. దానిలో ఇవ్వబడినటి అవసరమైన పౌష్టికత్వం ఇంటి కొరకు విడిగా దొరుకుతాయి!

ఐ.ఎస్.ఐ. సీలుతో మాల్టెక్స్ బిస్కట్లు నాణ్యత ధృవపరుపబడిన బిస్కట్లు.

ISI

MALTEX BISCUITS

సాతే బిస్కట్లు

heros' SBC 57 TEL

డిస్ట్రిబ్యూటర్లు,

ఎం. ఆర్. సాతే అండ్ కో

బాంబాగర్రోడ్, హైదరాబాద్-అం. ప్ర. ఫోన్: 43132-గ్రామ్:- FAVOURITE

పుష్కలమైన బోనస్ నురుగు, బట్టలు రెండింతలు తెలుపు!

ధర కేవలం 88 పైసలు పన్నులు అదనం

Bonus

బోనస్

పొడుపైన డిటర్జెంట్ బిళ్ళ

బోనస్ అత్యుత్తమమైన నురుగుతో బోల్చి చూస్తే, 50% నురుగు బట్టలను మరింత తెల్లగా, కాంతిగా ఉతుకుతుంది. బోనస్‌తో ఉతికిన బట్టలకు తెలుపుజేసే వేర సీలి మందు పదార్థాలు అవసరం లేదు. ఇప్పుడు ఇది పరకటి కంటె, ధర కూడా తక్కువ.

టామ్‌కో ఉత్పాదనలు—సరసమైన వేరం ధర స్వల్పం...పని ఉత్తమం

దిటాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

CMT8-19.233 76

NSF

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

హైదరాబాదు

ప్రకటన

(కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 640.బి ప్రకారం)

1976 మార్చి 2వతేదీన జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదింపబడినప్రకారం మరియు జనరల్ అడ్మినిస్ట్రేషన్ (పైనల్) డిపార్ట్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి తేదీ 22-3-1972గల జి.ఓ.ఆర్.టి. నెం. 1979 మరియు భారత ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 1/97/70-ఎలన్ (II) తేదీ 2-5-1972 మరియు నెం. 1/27/73-ఎలన్ (II) తేదీ 16-9-1974లోని షరతుల ప్రకారం మరియు 30-3-1976న తేదీన జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో స్థిరపర్చినట్లు 1-10-1972 నుండి 31-10-1972 వరకు గడువుకు కంపెనీ మాజీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. ఎస్. జయసింహ. ఐ.ఎ.ఎస్. కు బోనస్‌గా (ఎక్స్‌గ్రేషియా) రు. 420/- (మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) లను చెల్లించుటకు కేంద్రప్రభుత్వ ఆమోదానికై కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 310 ప్రకారం దరఖాస్తు పంపబడుచున్నదని నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చే దరఖాస్తు పంపబడుచున్నదని కంపెనీ సభ్యులందరికీ తెలియజేయుటకై ఇందుమూలంగా ప్రకటింపబడినది.

ది నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ తరపున

ఎస్.ఎస్. భాలేరావు

సెక్రటరీఅండ్ చీఫ్‌ఎకౌంటెంట్

హైదరాబాదు, ఆ.ప్ర

తేదీ 5.5.1976

PRAVIN INDIA/52/76

విజయవంతమైన 20వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

సుదర్శన్-70 ఎం.ఎం. — ఎయిర్ కూల్డ్, హైదరాబాదు
అలంకార్ — సికింద్రాబాదు
కాకతీయ — (వరంగల్)
భారత్ — (మహబూబ్‌నగర్)

నేడే చూడండి — నేడే చూడండి

శాంతి — ఎయిర్ కూల్డ్ హైదరాబాదు
రీగల్ — కైరతాబాద్
శోభన — బాలానగర్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
రామా — వరంగల్
వివోదా — ఖమ్మం
పిక్చర్‌ప్యాలెస్ — విశాఖపట్నం
వెంకటేశ్వర — కరీంనగర్
తదుపరి మాట్టు లక్ష్మి — మిర్యాలగూడ

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30 గం॥
రీగల్ 3-00, 6-45, 9-45 గం॥

అడ్వాన్స్ బుకింగ్: అన్ని థియేటర్లలోను పైతరగతులకు కలదు.

—శ్రీ నేవలర్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

14-5-76 శుక్రవారం బ్రహ్మాండమైన విడుదల!

తా॥ ఎస్. వి రంగారావు, అంజలీదేవి,
ఎస్. వరలక్ష్మి, ధూళిపాళ

చిత్రాణి—సికింద్రాబాద్

రోజూ 2-30, 6-15, 9-30

—నవయుగ

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publishers K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry.

వెంకటేశ—70 ఎంఎం

రోజూ ఉదయం 11.30 గంటలకు

ఆఖరి 3 రోజులు

అడుగుజాడలు

ఎన్.టి.రామారావు, జమున

సుదర్శన్ 35 mm

11, 12 మరియు 13 తేదీలలో

రోజూ ఉ॥ 11-15 గంటలకు

చింతామణి

తా. ఎన్. టి. రామారావు, జానకి, ఎస్. వి. రంగారావు, జమున, రేలంగి.

శాంతి—ఎయిర్ కూల్డ్ హైదరాబాద్

రోజూ ఉ. 11.30 గం.

విశ్వశాంతి వారి

కంచుకోట

(కొత్తకాపీ)

తా: ఎన్. టి. రామారావు, కాంతారావు, పాలి శి. దేవిక.

అడ్వాన్స్ బుకింగ్: పైతరగతులకు ఆటల సమయములలో కలదు.

32వ వారం

జి. పి. పిక్చర్స్

షాత్ర

(70ఎం.ఎం. అండ్ స్టీరియో ఫోనిక్ సౌండ్)

రామకృష్ణా-70ఎం.ఎం

2.00, 6.00, 8.45

రాశ్రీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్

10వ సంయుక్తవారం

మహామూర్స్

పబ్ సే బడా రుపయ్యా

(కలర్)

వినోద్ మెహ్రా, బాలీ, శశికళ, వరీందర్‌పాల్, మెహమూద్, అమీర్ పేట

జమ్‌రుద్ డ్రీమ్‌లాండ్

3.30, 6.30 9.30.

నేడే చూడండి

సురేష్ ప్రొడక్షన్స్

సోగ్గాడు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: డి. రామానాయుడు

శోభన్‌బాబు, జయసుధ, జయచిత్ర, నగేష్, పద్మనాభం, అల్లురామలింగయ్య.

బాలాజీచిత్రమందిర్

ఆటలు: 2-30, 6-00, 9-30.

నేడే చూడండి

ప్యారడైజ్

సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2.00 6.00. 9.45

14వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2.30, 6-15, 9-30

పంగం — హైదరాబాద్
వెంకటేశ్వర — వాగర్ కర్నూల్

అశోక్ టాకీస్

నిర్మల్

కైకలూరు మిలు నుండి బియ్యం జప్తు

హైదరాబాద్, మే 10

నిమావిభాగం సిబ్బంది ఈ నెల 4 వ తేదీన కర్నూలు జిల్లా ఆదోని పట్టంలో సిమెంటు డీలరు దుకాణాన్ని తనిఖీచేసి సిమెంటును బ్లాకు మార్కెటింగ్‌ను చేస్తుండగా 2360 రూపాయలు విలువచేసే 117 బస్తాల సిమెంటుతోపాటు దుకాణం యజమాని టి. గోపాలన్‌ను అరెస్టుచేశారు. ఆదోని పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు.

చిత్తూరు జిల్లా ఎర్రగుంటం గ్రామంలో ఒక రైతు ఎర్రజొన్నలు అమ్మకాయించి, తమిళనాడుకు దొంగదారిగా రవాణా చేస్తున్న పరిమాణాన్ని పట్టుకున్నారు. 1500 రూపాయలు విలువచేసే పరిమాణం రెండెడ్ల బండిని జప్తుచేశారు. బండికోలే వెంకటి ఎస్. సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశారు.

కృష్ణాజిల్లా కైకలూరులో సత్యనారాయణ బియ్యం వేదుకవగ నూనె మిల్లును తనిఖీచేసి వివిధ నిబంధనల అతిక్రమణ క్రింద రు. 80 వేల విలువచేసే 516 క్వింటాళ్ల ఆహార ధాన్యాలను జప్తుచేశారు మిలు యజమాని పి. సత్యనారాయణ, మరి ముగురు సభ్యులను అరెస్టుచేసి కైకలూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదుచేశారు.

ఆర్.ఎస్.యు. నాయకుడు జగన్మోహనరెడ్డి రాజీనామా

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవికి యూనియన్ సభ్యత్వానికి శ్రీ ఎమ్.జగన్మోహనరెడ్డి ఇటీవల రాజీనామా సమర్పించారు. యూనియన్‌తో సంబంధాలను పూర్తిగా తెగతెంపులు చేసుకొన్నట్లు ఆయన ఇటీవల ఒక ప్రకటనలో తెలియచేశారు. శ్రీ రెడ్డి వరంగల్‌లో కాకతీయ వైద్య కళాశాల విద్యార్థి.

నేడే చూడండి!

సంయుక్త 56వ రోజు

అంజలి

ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు

సంగం—హైదరాబాద్

(11, 12 మరియు 13 తేదీలలో)

రోజూ ఉ॥ 11-15 గంటలకు

మాయాబజార్

(న్యూప్రింట్)

ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి

మీరా

11, 12 మరియు 13 తేదీలలో

ఉదయం 11-15 గంటలకు

సంబరాల రాంబాబు

తా. శరత్, నారద, ఎస్. వి. రంగారావు

రహత్

రోజూ ఉ. 11-00 గంటలకు

రోజులుమారాయి

తా. ఎ. నాగేశ్వరరావు, జమున, రేలంగి

కమల్

మదనకామరాజు కథ

రోజూ ఉ॥ 11-00 గంటలకు

తా. కాంతారావు, హరనాథ్, రాజశ్రీ.

దీపక్

రోజూ ఉదయం 11-15 గంటలకు

మంచి మనిషి

(సరికొత్త ప్రింటు)

ప్రభాత్

రోజూ ఉదయం 11-30 గంటలకు

స్వర్ణమంజరి

ఎన్.టి. రామారావు, కన్నాంబ, అంజలి, నాగయ్య, రాజనాల, పద్మనాభం

సుదర్శన్ 70 mm

11, 12 మరియు 13 తేదీలలో

రోజూ ఉ॥ 11-15 గంటలకు

'అత్తగారు-కొత్తకోడలు'

తా. కృష్ణ, విజయనిర్మల, రాజబాబు.

విజయవంతమైన 17వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30



బసంత్ — హైదరాబాదు
చిత్రాణి — సికింద్రాబాదు
దుర్గాకళామందిర్ — వరంగల్
సుందర్ — ఖమ్మం
అశోక్ — మహబూబ్‌నగర్
భారత్ — కరీంనగర్

అశోక్—విజయవాడ

నేడు 119వ రోజు

రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

సెలెక్టు — బొల్లారం
శ్రీనివాస — రామచంద్రాపురం
శ్రీకృష్ణ — మార్యాపేట
వరసింహటాకీస్ — నాగార్జునసాగర్
తదుపరి మాట్టు:
శ్రీ గౌరీశంకర్ టాకీస్ — మునగాల

4వ హౌస్‌ఫుల్ వారం

ప్రతిఆట ప్రదర్శనకు ఒక గంట ముందు ఉన్నత తరగతులకు టిక్కెట్లు ఇవ్వబడును

తపస్య

(ఈస్ట్‌మన్ కలర్)

రాజీ, పరీక్షిత్ సహాని, ఆర్. సాని.

రాయల్

3-30, 6-30, 9-30

నేడు 172వ రోజు

రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

నవ్వుల నాగయ్యగారు

నవ్వరం నరకం

పాండర్ — హైదరాబాద్
విజయలక్ష్మి — అమీర్ పేట

17వ సంయుక్తవారం



దీపక్

రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

లక్ష్మి — మిర్యాలగూడ
నటరాజ్ — మహబూబ్‌నగర్
శాంతి — పార్వతీపురం

14-5-76 శుక్రవారం గొప్ప విడుదల!

రామ్ దయాల్స్

జార్రా

(ఈస్ట్‌మన్ కలర్)

(మూవీ ఎంటర్‌ప్రైజెస్ సమర్పణ)

నిర్మాత రామ్ దయాల్

దర్శకుడు శంభూ మిశ్రా

సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

పాటలు వర్మా మల్లిక్

తా॥ నవీన్ నిశ్చల్, రేఖా, డానీ డెంజోంప, అరుణా ఇరాని, ఇందీవర్, ఊర్మిళా భట్.

లత — నల్గొండ
శ్యామ్ — వరంగల్
సుధ — ఖమ్మం
అజంతా — కరీంనగర్

6వ సంయుక్త వారం

కమల్ — బాదర్ హాట్
సంగీత్ — ఎయిర్ కండిషన్డ్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నవీన్—వరంగల్
వెంకటలక్ష్మి—ఖమ్మం

విజయవంతమైన 23వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

వెంకటేశ

(ఎయిర్ కండిషన్డ్ హైదరాబాదు)

14వ తేదీ నుండి విజయలక్ష్మి—అమీర్ పేట

విజయవంతమైన 19వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

శ్రీనివాస-35ఎం ఎం—ఎయిర్ కూల్డ్, హైదరాబాద్

కృష్ణా టాకీస్—వర్గాండ

విజయవంతమైన 9వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

ప్రభాత్ — హైదరాబాద్
అంబే — ఖమ్మం

శ్రీనివాస—మిర్యాలగూడ
లక్ష్మి టాకీస్—యాదగిరిగుట్ట

విజయవంతమైన 8వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

ఏన్నెన్నో కూట్లు చూశాను కాని
ఈ కూటేలో
అర్థం గావటంలేదే?



సుదర్శన్-35 ఎం.ఎం.—ఎయిర్ కూల్డ్, హైదరాబాద్
మీరా — ఎయిర్ కూల్డ్, సికింద్రాబాద్
అంజలి — సికింద్రాబాదు
పరోజ్ — వరంగల్
రాఘవమహల్ — ఖమ్మం
రమేష్ — విశాఖపట్నం
బాలకృష్ణ — కరీంనగర్

అడ్వాన్సు బుకింగ్: అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు సా॥ 4 గంటలనుండి 6 గంటల వరకు పై తరగతులకు కలదు.